1

నవతెలంగాణ



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 13 ఏప్రిల్ 2023

ఉపాధి హామీ పనులపై సమీక్ష



నవతెలంగాణ రాయపోల్

రాయపోల్ మండల పరిధిలో గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులు, జరగబోయే పనులపై ఏపీడీ సతీష్‌కుమార్ బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో రాయపోల్ మండలంలో కూలీల హాజరు శాతం తక్కువగా ఉంటుందని, ఇకమీదట అలా ఉండకుండా అధిక సంఖ్యలో కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. గతంలో గ్రామాలలో పెద్ద పెద్ద చెరువులలో పూడికతీత పనులు నిర్వహించేవారమని ఇప్పుడు అలాంటి అవకాశం లేదని అన్నారు. చిన్న కుంటలలో పూడికతీత పనులు.. ఆ పూడికలో తీసిన మట్టిని రైతుల పొలాలకు తరలించాలన్నారు. కాలువలు పూడికతీత వంటి పనులు కూలీలకు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకొని ఉపాధి పొందాలన్నారు. కూలీలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, ఇరిగేషన్ ఏఈఈ విజయ్ ప్రకాష్, ఎంపీఓ లక్ష్మీనారాయణ, ఇన్చార్జి ఏపీఎం రవి, టిపి నాగార్జున, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులను చూసి హర్షం వ్యక్తం చేసిన మంత్రులు



నవతెలంగాణ-తొగుట

అపర భగీరథుడు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కాళేశ్వరంతో సృష్టించిన అద్భుతాలను సిరిసిల్ల పర్యటనకు వెళ్తూ ఏరియల్ వ్యూ ద్వారా స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి కేటీఆర్, ప్లానింగ్‌బోర్డు ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ బుధవారం పరిశీలించారు. కాళేశ్వరం జలాలతో నిండుకుండలా ఉన్న కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టును చూసి మంత్రముగ్ధులై హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణను తాకట్టు పెట్టేలా కాంగ్రెస్, బీజేపీ విధానాలు

- రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు







నవతెలంగాణ-జోగిపేట

కాంగ్రెస్, బీజేపీ విధానాలు తెలంగాణను తాకట్టు పెట్టే విధంగా ఉన్నాయని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. బుధవారం సంగారెడ్డి జిల్లా అందోల్ మండలంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంట్‌కు, నీళ్లకు లోటు లేదని రైతులు అనడం ఆనందంగా ఉన్నదన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతం నుంచి డిప్యూటీ సీఎం ఉన్నప్పటికీ.. సింగూరు లిఫ్ట్ ఇరిగేషన్, కాలువలు పూర్తి కాలేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే పనులన్నింటినీ పూర్తి చేసి రెండు పంటలకు సాగుకు నీరందిస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో లంచాలు ఇవ్వనిదే పని అయ్యేది కాదని.. కానీ నేడు ఒక్క రూపాయి లంచం లేకుండా ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు చేరుతున్నాయన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. యాసంగిలో చివరి గింజ వరకూ ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణలో 56 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు పండిస్తున్నారన్నారు. ఇక్కడ తాలెల్మ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పదివేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. 40 ఎండ్లల్లో ఎన్నడూ నిండని చెరువులు.. నేడు వేసవిలోనూ అలుగులు పారుతున్నాయన్నారు.

జర్నలిస్టులు సమాజహితం కోసం కషి చేయాలి

సమాజ హితం కోసం జర్నలిస్టులు నిరంతరం కషి చేయాలని మంత్రి అన్నారు. అందోల్‌లోని సంగుపేట వద్ద గల జర్నలిస్టు కాలనీలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలను తెలంగాణ మీడియా అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, ఎంపీ బి. బి పాటిల్, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీలతో కలిసి పంపిణీ చేసారు. ప్రజలకు వాస్తవాలను చెప్పే భాద్యత జర్నలిస్టులదని, ఆ దిశగా జర్నలిస్టులు పని చేయాలని మంత్రి సూచించారు. తెలంగాణ ఉద్యమం లో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదన్నారు. కాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో12 వేల అక్రిడిటేషన్‌లు ఉంటే.. నేడు 21,295 అక్రిడిటేషన్లు ఉన్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా రూ.100 కోట్ల జర్నలిస్టుల సంక్షేమ నిధిని ఇచ్చారన్నారు. రూ.15 కోట్లతో మీడియా భవన్ నిర్మాణం పూర్తి అయిందని తెలిపారు. చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఫించన్ ఇచ్చి ఆదుకుంటున్నదన్నారు. తెలంగాణ లో జరుగుతున్న అభివద్ధి, సంక్షేమాన్ని విస్తతంగా ప్రజలకు తెలియజేయాలన్నారు. అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చొరవతో నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే సిద్దిపేట, గజ్వేల్, మెదక్, జహీరాబాద్, నారాయణ్ ఖేడ్ లలో జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చామని, త్వరలో సంగారెడ్డి జర్నలిస్టులకు ఇవ్వనున్నట్లు తెలిపారు.

576 'డబుల్' ఇండ్లకు గృహప్రశాలు

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని మూడు చోట్ల 576 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో బుధవారం లబ్దిదారులతో కలిసి మంత్రి గహప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూపాయి లంచం తీసుకోకుండా పేద ప్రజల కోసం సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తున్నారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నీటి వసతి కోసం జిల్లా కలెక్టర్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రాలో రానివారికి 50 నుంచి 100 డబుల్ బెడ్ రూములు మంజూరు చేసి అందిస్తామన్నారు. సీసీ రోడ్లు నిర్మిస్తామన్నారు. కాంగ్రెస్ వాళ్లకు కూడా డ్రాలో డబుల్ బెడ్ రూమ్‌లు వచ్చాయని.. వారు ఒక్కసారి ఆలోచన చేయాలని గుర్తు చేశారు.

అభివద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

హైవే రోడ్డు నుంచి అందోల్ వరకు రోడ్డు డివైడర్ పనులకు రూ.2.30 కోట్ల పనులకు శంకుస్థాపన, బహదూర్ ఖాన్ ఫంక్షన్ హాల్ నూతన భవనానికి శంకుస్థాపన, జోగిపేటలోని అంబేద్కర్ విగ్రహావిష్కరణ, అందోల్‌లోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద యోగా సెంటర్‌కు శంకుస్థాపన, అందోలులోని బస్తీ దవాఖానా ప్రారంభోత్సవం, రూ.2 కోట్లతో టీఎస్‌యుఐడీఎఫ్ నిధులతో మాడ్రన్ దోభీఘాట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, జోగిపేటలోని క్లాక్ టవర్ పునరుద్ధరణ ప్రారంభం, అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో రూ.25 కోట్ల సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపన, జోగిపేటలోని నేతాజీ పార్కు వద్ద ఓపెన్ జీమ్ ప్రారంభం, ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ప్రారంభం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్,అదనపు కలెక్టర్ వీరారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్, మఠం బిక్షపతి, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, అందోల్ ఎంపీపీ బాలయ్య, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, తహసీల్దార్ వెంకటేష్, ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు లింగాగౌడ్, మండల అధ్యక్షులు వరకల అశోక్, మాజీ మార్కెట్ చైర్మెన్ నారాయణ, నాగభూషణం, మల్లికార్జున్, కౌన్సిలర్లు కోరబోయిన నాగరాజు, దుర్గేష్, చందర్, భవాని నాగరత్నం గౌడ్, ప్రవీణ సంతోష్, సర్పంచ్ కవిత, యాద గౌడ్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, విజయ్ కుమార్, సార శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు శివ శేఖర్, రామా గౌడ్, కష్ణ గౌడ్, గజేందర్ రెడ్డి, అనిల్ రెడ్డి, నరసింహారెడ్డి, పద్మనాభ రెడ్డి, వెంకటేశం, గోపాల్ రావు, సత్యం, లక్ష్మణ్, మహేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించాలి

ఓటర్ కార్డుల జారీ బూత్ లెవెల్ అధికారుల నియామకంపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల అధికారి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించాలని ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి సంయుక్త ఎన్నికల అధికారి టి.రవికిరణ్‌తో కలిసి ఆయన జిల్లా కలెక్టర్లతో ఓటర్ జాబితాలో ఫొటో సిమిలర్ ఎంట్రీ ధృవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, బూత్ లెవెల్ అధికారుల నియామకం అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ స్థాయి అధికారులు కీలకపాత్ర పోషిస్తారని తెలిపారు. ప్రైవేట్ వ్యక్తులను బూత్ స్థాయి అధికారులుగా నియమించొద్దన్నారు. సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మాట్లాడుతూ ఓటరు జాబితా నుంచి తొలగించిన పేర్ల వివరాలు మరోసారి పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు డాక్యుమెంట్లు సంతకాలు ఉన్నాయో లేవో తనిఖీ చేస్తామన్నారు. సిద్దిపేట ఆర్డీఓ అనంతరెడ్డి, ఎన్నికల విభాగం డిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ప్రాంగణంలో న్యాయ అవగాహన సదస్సు



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ న్యాయ సేవా అధికారి సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ హైదరాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శశిధర్ రెడ్డి సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జే.హనుమంతరావు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ భాగంగా బుధవారం మహిళ ప్రాంగణంలో ఆశా కార్యకర్తలతో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జై. హనుమంతరావు హాజరై మాట్లాడుతూ.. అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా చేయగలమన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉంటూ గ్రామ ప్రజలకు ఆరోగ్య విషయాలపై దష్టి సారించేలా చూడాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు అందుకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మన హక్కులు కూడా తెలుసుకోవాలని మహిళా సాధికారత కోసం పాటుపడాలన్నారు. భూ తగాదాలు కుటుంబ తగాదాలు లాంటివి ఊర్లలో జరిగితే తమకు తెలిసిన చట్టాలు చెప్పి ఏ విధంగా తగాదాలు పరిష్కరించుకోవాలో అవగాహన కల్పించాలన్నారు. ఉచిత న్యాయ సలహా కావాలంటే న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. మహిళా ప్రాంగణ నిర్వాహకురాలు రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం కోసం జీవన విధానంలో మార్పురావాలి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ఆరోగ్యంగా ఉండాలంటే తమ జీవన విధానంలో మార్పు కోసం సమయపాలన పాటించాలని హుస్నాబాద్ కోర్ట్ జూనియర్ సివిల్ జడ్జి శివరంజని అన్నారు. బుధవారం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. న్యాయవాదులతో కలిసి ఆసుపత్రిలో ఆవరణలో మొక్కలు నాటి రోగులకు పండ్లను పంపిణీ చేశారు. డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించిన జడ్జి శివరంజని ఆస్పత్రిలోని వైద్య సౌకర్యాలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్జి శివరంజని మాట్లాడుతూ ఆసుపత్రికి తాను న్యాయ సంబంధమైన విషయాలు చెప్పడానికి రాలేదని, అన్నిటికంటే ముఖ్యమైనది ఆరోగ్యమని అన్నారు. నేడు ప్రతీది రసాయనాలతో కల్తీ మయంగా ఉందని, తినే ఆహారం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైనా కావాలని తప్పు చేస్తే నేరం అవుతుందని, యాదృచ్ఛికంగా జరిగిన దానికి ఎవరమైన ఏం చేయలేమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చిత్తారి రవీందర్ బాకం సంపత్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోళ్లుపై రైస్ మిల్లర్లతో సమావేశం



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

సమీకృత సిద్దిపేట జిల్లా కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.శ్రీనివాస్‌రెడ్డి వరిధాన్యం సేకరణ ప్రక్రియపై అధికారులు, మిల్లర్ల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో డీసీఎస్‌వో బ్రహ్మారావు, డీఎం(సి.యస్.సి) హరీష్, డీసీవో,ఇంచార్జ్ డీఆర్‌డీవో చంద్రమోహన్‌రెడ్డి, డీఎంవో రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు తగ్గించాలని మంత్రికి వినతి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీలో అధికంగా ఉన్న ఇంటి పన్నులను తగ్గించాలని కోరుతూ చేర్యాల మున్సిపల్ పాలకవర్గం బుధవారం జిల్లా కేంద్రం సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 0.25 ఉన్న ఇంటి పన్నును 0.125 గా తగ్గించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సి డి ఎం ఏ కార్యాలయానికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి,ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్, నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం పనులకు భూమి పూజ



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని జిల్లాల గడ్డ గ్రామం నుండి మిర్జాపూర్ వెళ్లే మార్గమధ్యలో బ్రిడ్జి నిర్మాణానికి బుధవారం ఎంపీపీ లకావత్ మానస భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మానస మాట్లాడుతూ రూ.48 లక్షలతో బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. జిల్లాల గడ్డ సర్పంచ్ లింగయ్య నాయక్, మీర్జాపూర్ సర్పంచ్ తరాల లతా మహేందర్, డి ఈ సదాశివరెడ్డి, ఏఈ స్నేహ, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

వాహనదారులు ట్రాఫిక్ నిబంధలు పాటించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. జిల్లాలో వంటి మామిడి నుండి బెజ్జంకి ఎక్స్ రోడ్ వరకు రాజీవ్ రహదారి వెంబడి రోడ్డు భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. బుధవారం సమీకృత సిద్దిపేట జిల్లా కార్యలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశానికి సీపీ శ్వేత హాజరయ్యారు. ముందుగా ఇంతకుముందు జరిగిన రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో అంశాల పురోగతిపై ప్రోజెక్టర్‌లో చూపించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ మెయింటెనెన్స్, రహదారిపై ప్రమాదాలు జరిగే ప్రదేశాలు గుర్తించడం, రోడ్డు భద్రతకు సంబంధించి అనేక అంశాలకు జిల్లా అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సీఎం ఎస్.శ్వేత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్ %ఆ%బి ఈఈ సుదర్శన్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్ ఏసీపీలు రమేష్, దేవారెడ్డి, సతీష్, సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి ఫణిందర్, ఎంవిఐ సురేష్, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్,ఆర్టీసీ, హెచ్ కె ఆర్ ఆఫీసర్లు, ఇండిపెండెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సర్కార్‌పై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందడం లేదని పల్లె పల్లె ఇంటింటికి ప్రచారం చేస్తూ కేంద్ర సర్కారుపై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం హుస్నాబాద్ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీని బ్రిటిష్ వలస పాలనలో 1920 సంవత్సరంలో కార్మికులు స్థాపించారన్నారు. గ్రామస్థాయి నుండి ప్రారంభమైన సిపిఐ పార్టీ ఇరవై తొమ్మిది రాష్ట్రాల్లో సిపిఐ పార్టీ ఉన్న విషయాన్ని పాలకులు గుర్తించాలన్నారు.మతతత్వ పార్టీ బిజెపి ఎప్పుడు కమ్యూనిస్టు పార్టీల ను కక్షపూరిత ధోరణి తో చూస్తుందన్నారు. సిపిఐకి జాతీయ హెూదా పోతే, కిరిటాలు ఏమి పోవనీ సిపిఐ పార్టీ బలోపేతానికి గట్టిగా కృషి చేస్తామన్నారు. ఈనెల 16వ నుండి 30 వరకు పల్లె పల్లెకు సిపిఐ అనే కార్యక్రమాన్ని చేపడుతుందని తెలిపారు. ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టడానికి ఈడి, ఐటి,సిబిఐ,సంస్థల ద్వారా దాడులు చేపిస్తూ కేసులు పెట్టించడం కేంద్ర ప్రభుత్వం యొక్క దుష్ట సంస్కృతి అని విమర్శించారు. దేశంలోనీ ఎమ్మెల్యేలు, ఎంపీలు,చాలావరకు నేరచరిత్ర కలిగి ఉన్నారని అలాంటి వారి వలన ఈ ప్రజాస్వామ్యానికే తలవంపు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పొతిరెడ్డి వెంకటరెడ్డి, వెల్పుల బాలమల్లు, యెడల వనేష్, కనుకుట్ల శంకర్, కిష్టపురం లక్ష్మణ్, అశోక్, బన్సిలాల్, భూమయ్య, ప్రతాప్ రెడ్డి, సంజీవరెడ్డి, ఎగ్గోజు సుదర్శన్ చారి, గూడ పద్మ ,పిల్లిరజిని, పొన్నబొయిన మమత,ఏలూరి స్వాతి,జెరిపోతుల జనార్ధన్,వెల్పుల శ్రీనివాస్,బొనగిరి శంకర్,కుడికాల బాల్ మెహన్,సంగెం మధు, శ్రీనివాస్, సుధాకర్, పొదిల కుమరస్వామి తదితరులు పాల్గొన్నారు.

తిప్పనగుల్లలో ఏరులై పారుతున్న మద్యం

బెల్టు షాపులు బంద్ చేయాలని గ్రామస్తుల వేడుకోలు

నవతెలంగాణ - నిజాంపేట

మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో మద్యం ఏరులై పారుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. తిప్పనగుల్లలో ఎక్కడ చూసినా బెల్ట్ షాప్‌లే దర్శనమిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి లైసెన్సులు లేకుండానే మద్యం అమ్ముతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కల్వకుంట, చల్మెడ గ్రామాలలో మద్యం బంద్ చేయాలని ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. కల్వకుంటకు కూతవేటు దూరంలో గల తిప్పనగుల్లలో అనేక బెల్ట్ షాపులు వెలిశాయి. అధికారుల కనుసన్నల్లోనే ఈ తంతు సాగుతోందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గోదాముగా సాలోజిపల్లి ప్రాథమిక పాఠశాల



నవ తెలంగాణ టేక్మాల్

సాలోజిపల్లి గ్రామంలోపి ప్రాథమిక పాఠశాల గోదాముగా మారిందనడానికి అందులో వేసిన సిమెంట్ బ్యాగులే నిదర్శనమని స్థానికులు వాపోతున్నారు. ప్రాథమిక పాఠశాల వంట గదిలో సిమెంట్ బ్యాగులు వేస్తే గాలి కారణంగా పిల్లలకు పెట్టే ఆహారంలో సిమెంటు పడుతున్నా పట్టించుకునే వారే లేరని మండిపడుతున్నారు. ఈ విషయమై పాఠశాల హెచ్ఎం రజితను వివరణ కోరగా తనకు సమాచారం లేకుండానే కాంట్రాక్టర్ సీసీ రోడ్డుకు సంబంధించిన సిమెంటు బ్యాగులు వేశారన్నారు. కనీసం గ్రామ సర్పంచ్ కూడా ఇన్ఫర్మేషన్ ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని అన్నారు.

ఫిట్‌నెస్‌లేని స్కూల్ బస్సులను సీజ్ చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ కుమార్



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేటటౌన్‌లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకుంటూ నడుపుతున్న స్కూల్ బస్సులను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బస్సు డ్రైవర్‌కు లైసెన్స్ లేకున్నప్పటికీ బస్సులను నడిపిస్తున్నారని, బస్సు డ్రైవర్ డోర్ సరిగా వేసుకోకుండా బస్సులు నడిపిస్తున్నారన్నారు. ఈ స్కూలు బస్సులు లైసెన్స్ రద్దు చేయాలని ఆర్టీవో కార్యాలయంలో జిల్లా రవాణా శాఖ అధికారి దుర్గాప్రసాద్ కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫిట్ నెస్ లేకుండా నడుపుతున్న స్కూల్ బస్సును సీజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకుల పొడిచెట్టి రాజు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

కరపత్రం ఆవిష్కరిస్తున్న టీఎస్‌సీపీఎస్‌ఈయూ నాయకులు



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్‌సీపీఎస్ ఈయూ జిల్లా సమన్వయ కర్త ఏ.కరుణశ్రీ అన్నారు. బుధవారం జిల్లా కోర్టు, మున్సిపల్ కార్యాలయం, జెడ్పీ కార్యాలయాల్లో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక ఉద్యోగి తన జీవిత కాలం మొత్తం సేవ చేసినా రిటైర్ అయ్యాక అవసాన దశలో ఆర్థిక అవసరాలకు ఇతరుల మీద ఆధార పడాల్సి రావడం శోచనీయం అన్నారు.పెన్షన్ ఉద్యోగి హక్కు, యాజమాన్యాలు వేసే భిక్ష కాదని, పెన్షన్ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. రాజ్యాంగబద్ధంగా పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం 16 ఏప్రిల్ న జరుగుతున్న కాన్స్టిట్యూషనల్ మార్చ్ లో జిల్లా లో పని చేస్తున్న ప్రతి ఒక్క సి పి ఎస్‌ఉద్యోగి పాల్గొని ఆకాంక్ష ను ప్రభుత్వం దృష్టి కి తీసుకు వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో లో జిల్లా అధ్యక్షులు డా.బాబు,జిల్లా అధ్యక్షులు దెవరాజ్, ప్రధాన కార్యదర్శి శశి కుమార్ వివిధ శాఖల్లోని ఉద్యోగులు హర్షిత, శ్రీకాంత్,రమేష్,రాకేష్, లక్ష్మి రాజేష్,శ్రీనివాస్, చందు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ సీజ్ చేసిన అధికారి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం పోతారం(జె) గ్రామంలో బుధవారం పలు కిరాణా షాపులను జిల్లా పంచాయతీ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓ కిరాణా షాపులో నిషేధిత ప్లాస్టిక్ అమ్ముతున్నారని తెలిసి పంచాయతీ అధికారి దేవకి ఆ ప్లాస్టిక్ ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ ను వాడరాదని, వాడిన వారిపై గ్రామపంచాయతీ నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరివేద ప్రమీల, ఎంపీఓ కవి కుమార్, కార్యదర్శి మహేష్, బీఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
గురువారం 13 ఏప్రిల్ 2023

కంకోల్లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని కంకోల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. తాను అంబేద్కర్ రచించిన రిజర్వేషన్ మూలంగానే అందోల్ ఎమ్మెల్యేగా అవకాశం కలిగిందన్నారు. అలాంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకోవాలని యువతకు సూచించారు. ఎంపీపీ శైలజ, జడ్పీటీసీ పైతర మీనాక్షి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, సీనియర్ నాయకుడు శివశంకర్, సర్పంచులు విశ్వనాథం, రమేష్, రైతుబంధు మండల అధ్యక్షుడు పరశురామ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్న వీరయ్య స్వామి, మాజీ సర్పంచ్ రాములు, బిఆర్ఎస్ యువత అధ్యక్షుడు ఆనంద్ రావు, ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



నవతెలంగాణ-కొండాపూర్

భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని డీసీసీ అధ్యక్షురాలు నిర్మల రెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చిల్లర గోపులారంలో బుధవారం అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆమె మాట్లాడారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎనలేని కృషి చేశారని, ఆయన ఆశయాలను కొనసాగిద్దామన్నారు. తన కుటుంబం విచ్ఛిన్నమవుతున్నా దేశం కోసం, తన ప్రజలను కాపాడడం కోసం తన జీవితాన్ని అర్పించిన మహనీయుడని కొనియాడారు. కాగా విగ్రహ ప్రతిష్టాపనకు తన వంతుగా సాయం చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రకాష్, భరత్ సాయి రెడ్డి, ఉపసర్పంచ్ రాములు, వార్డు మెంబర్లు, సతీష్, గోవర్ధన్, సునీల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భానుడి భగభగలు



- రోజురోజుకీ పెరుగుతున్న ఎండల తీవ్రత
- చిరువ్యాపారులపై ప్రభావం
- చెట్ల నీడలోనే ఉపాధి కూలీలు
- కానరాని ఓఆర్ఎస్, ప్రథమ చికిత్స కిట్లు

నవతెలంగాణ-ఝరాసంగం

ఉదయం పది గంటలకే సూర్యుడు నిప్పులు కురిపిస్తున్నాడు. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతతో జనం అల్లాడిపోతున్నారు. మధ్యాహ్న సమయంలో రోడ్డు పైకి రావడానికి భయపడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో తలకు గుడ్డలు, టోపీలు, కళ్లద్దాలు ధరించి వస్తున్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు మధ్యాహ్నం భోజనం చేసేందుకు ఇంటికి రావడానికి జంకుతున్నారు. ఉపాధి హామీ కూలీలు ఉదయాన్నే పనులకు వెళ్లి 10 గంటలకల్లా ఇంటికి చేరుకుంటున్నారు. ఏప్రిల్ నెలలోనే ఎండలు ఇలా ఉంటే వచ్చే మే నెలలో ఎండల తీవ్రత ఏలా ఉంటాయయో అని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.

చెట్ల నీడలోనే ఉపాధి హామీ కూలీలు..

పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 10 డిగ్రీలు అధికమయ్యాయి. ఉదయం 10గంటల నుంచే భానుడు మండిపోతున్నాడు. ఉక్కపోత కూడా మొదలవడంతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. పగటిపూట ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే హడలిపోతున్నారు. కాగా మండలంలోని పలు గ్రామాల్లో పెద్దఎత్తున ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. గతంలో కూలీలు పనిచేసే చోట్ల నీడ కోసం షామియానాలు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచేవారు. ప్రస్తుతం ఎక్కడా ఆ సౌకర్యాలు కానరావడం లేదు. చెట్ల కిందే సేదదీరాల్సిన దుస్థితి. ఈ నేపథ్యంలో వారికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో జనసంచారం బాగా ఉండే ప్రాంతాల్లో పంచాయతీ అధికారులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు చలివేంద్రాలు ఏర్పాటు చేసి దాహార్తి తీర్చేవారు. ఝరాసంగం మొత్తానికి కలిపి ఒక చలివేంద్రాన్ని మాత్రమే ఆలోచన యూత్ వారు ఏర్పాటు చేశారు. వడగాడ్పుల నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు అవగాహన కల్పించాల్సి ఉంది. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కరపత్రాలు పంపిణీ చేయాల్సి ఉంది. అయితే మండలంలో ఆ ఊసే లేకుండా పోయింది.



(ఫైల్)

మండలంలో ఎండల తీవ్రత..

తేది (ఈనెలలో)	గరిష్టంగా	కనిష్టంగా
12న	38.0	22.7
13న	37.0	36.0

శీతల పానీయాలకు మంచి గిరాకి...

ఎండ అ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు శీతల పానీయాలు అందుకు ప్రజలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. దీంతో కూల్ డ్రింక్ షాప్ ను కిటకిటలాడుతున్నాయి కొబ్బరి బొండాలు గిరాకీ పెరిగింది ఒక్కోటి రూ.30 నుంచి 40 దాకా విక్రయిస్తున్నారు. ఎండకు భయపడి చాలా మంది ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లలోనే గడుపుతున్నారు ఇళ్లలో నుంచి ఉపశమనం పొందేందుకు హై స్పీడ్ ఫ్యాన్ కూలర్లు వినియోగిస్తున్నారు. ఫలితంగా వీటి విక్రయాలు కూడా పెరిగాయి అనడంలో అతిశయోక్తి లేదు. వీటి ప్రభావం కరెంటు వినియోగంపై ఎక్కువగా పడుతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఎండలు మరింత పెరిగే అవకాశం ఉంది

ఏప్రిల్ నెలలో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటే అవకాశం ఉంది. మే మాసంలో మరింత పెరిగే అవకాశాలు న్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఎండల తీవ్రత కాస్త పెరగవచ్చు. రైతులు, కూలీలు, చిరువ్యాపారులు వీలైనంతవరకు రోజంతా ఎండలో లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

-ఏఎస్ఓ రాజేష్, ఝరాసంగం

చిరు వ్యాపారుల పై ప్రభావం..

మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలోని ప్రధాన రహదారుల పక్కన ఎండల తీవ్రత తోపుడుబండ్ల వ్యాపారులకు పై పడుతుంది. ఎండల వల్ల ప్రజలు రోడ్లపైకి రావడం తగ్గించారని.. దీంతో వ్యాపారాలు పడిపోయి జీవనోపాధి దెబ్బ తింటుందని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిమ్మ రసాలు, మజ్జిగ, కొబ్బరి బోండాలు, బాదంపాలు, చెరుకు రసం లాంటి వ్యాపారులు మాత్రం వేసవిలో నాలుగు డబ్బులు వెనకేస్తున్నారు.

రోజుకు సగటున 4 లీటర్ల నీరు తీసుకోవాలి

ముఖ్యంగా గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు ఎండలకు దూరంగా ఉండడం మంచిది. వీరికి వడదెబ్బ తగిలే ప్రమా దం ఎక్కువ. అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు తీసుకె ళ్లండి. కళ్లకు అద్దాలు తలకు టోపీ ఉండేలా చూసుకోవాలి. ఎండాకాలం ప్రతి రోజూ నాలుగు లీటర్ల మంచినీళ్లు తాగా లి. ఓ.ఆర్.ఎస్ కలిపిన నీళ్లు తాగడం ఇంకా మంచిది. అంతే కాకుండా నిమ్మరసం,పుచ్చకాయ లాంటివి తిస్కో వాలి. వడదెబ్బకు గురైతే ఆస్పత్రికి వెళ్లడం ఉత్తమం. వీలైనంత మటుకు టీ, కాఫీలకు దూరంగా ఉండాలి. శరీరానికి వేడి నుంచే పదార్థాలను వీలైనంత మటుకు తగ్గించుకుంటే మంచిది.

-డాక్టర్ రమ్య, ఝరాసంగం

భేల్‌కు 80 వందే భారత్ రైళ్ల భారీ ఆర్డర్

నవతెలంగాణ-రామచంద్రాపురం

మహారత్న కంపెనీల్లో ఒకటైన భేల్ కంపెనీకి భారీ ఆర్డర్ దక్కింది. భేల్-టిటాఘడ్ వ్యాఘన్స్ సంయుక్తంగా ఈ భారీ ఆర్డర్‌ను చేపడతాయి. 80 స్లీపర్ క్లాస్ వందే భారత్ రైల్లకు గాను ఒక్కో రైలుకు రూ.120 కోట్ల చొప్పున రూ.9600 కోట్లు కేంద్ర ప్రభుత్వం వీటికి ఖర్చు చేయనుంది. ఎన్నో దేశ, విదేశీ కంపెనీలు ఈ భారీ ఆర్డర్ దక్కించుకునేందుకు ప్రయత్నించినప్పటికీ భేల్ కంపెనీకి ఈ ఆర్డర్ రావడం పట్ల అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. 35 ఏండ్ల పాటు ఈ రైళ్ల నిర్వహణ బాధ్యత కూడా తమకే దక్కిందని భేల్ అధికారులు తెలిపారు.

కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని మంత్రికి వినతి



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట ప్రభుత్వాసుపత్రుల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని రాష్ట్ర ఆర్థిక మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకు సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించినట్టు ఆయన తెలిపారు.

మంచి నీటి ఎద్దడికి ఎమ్మెల్యే సొంత నిధులతో చర్యలు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ ప్రజలకు వేసవిలో తాగు నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సొంత నిధులతో చర్యలు చేపట్టారు. బొల్లారం మున్సిపాలిటీలోని పోచమ్మ బస్తీలో ఎమ్మెల్యే జిఎంఆర్ ఏర్పాటు చేసిన రెండు మంచి నీటి ట్యాంకర్లను బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి స్థానికులతో కలిసి పూజలు నిర్వహించి నీటి సరఫరా ప్రారంభించారు. ప్రజా సమస్యలను తెలుసుకొని ముం దస్తు చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి కౌన్సిలర్ చంద్రారెడ్డి మున్సిపల్ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కా రానికి కృషిచేసిన నాయకులను బస్తీ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో స్థానిక నాయకులు సందీప్, దీననాథ్, రాజారామ్, వెంకటయ్య, నరేం దర్, నవీన్ రెడ్డి, విజయ్, జిఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

గూగుల్ ఉమెన్ ఇంజనీర్స్‌కు గీతం విద్యార్థినుల ఎంపిక



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం మొదటి సంవత్సరం విద్యార్థి నులు అస్మా మొహమ్మద్, సంఘన్నా బేతి, శ్రీప్రణతి మామిడి, సాయిశ్రీ కొడాలిలు గూగుల్ మద్దతుతో నిర్వహి స్తున్న టాలెంట్ స్ప్రింట్ మహిళా ఇంజనీర్స్ ప్రోగ్రాముకి ఎంపిక య్యారు. ఈ విష యాన్ని గీతం కెరీర్ గైడెన్స్ కేంద్రంలోని కాంపిటెన్స్ డెవల ప్మెంట్ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్ల డించారు. ఈ ప్రోగ్రా మ్ మహిళా విద్యార్థులను ప్రపంచ స్థాయి ఇంజనీర్లుగా తీర్చిదిద్దే రెండేళ్ల కార్యక్ర మమని, లక్ష రూపాయల స్కాలర్ షిప్ తో పాటు వంద శాతం ఫీజు మినహాం యింపు ఉంటుందన్నారు. తమ విద్యార్థులు ఈ ప్రోగ్రామ్ కి ఎంపిక కావడానికి సహకరించిన తన సహోద్యోగులు, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజకుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సంపత్‌లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అంబేద్కర్ జయంతి రోజున ర్యాలీని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో రేపు(శుక్రవారం) నిర్వహించే భారీ ర్యాలీని జయప్రదం చేయాలని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ నాయకులు కాషాపగా ఇమ్మయ్య, పంబాల దుర్గ ప్రసాద్, బంగారు కృష్ణ కోరారు. ఈ సందర్భంగా బుధవారం సంగారెడ్డి పట్టణం ఐబీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ జయంతి సందర్భంగా రేపు సాయంత్రం 4 గంటలకు సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డి పల్లి పియస్ఆర్ గార్డెన్ నుండి పాత బస్ స్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తునామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని దళితులు, గిరిజనులు మైనార్టీలు మేధావులు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలి కోరారు. నాగరాజు , రమణి అనిల్ కుమార్, వేణు గోపాల్, పొట్టిగాళ్ల మోహన్, ఏరోళ్ల పోచయ్య శ్రీనివాస్ ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పాసులు అందజేత



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఆర్టీసీ డిపో మేనేజర్ ఆదేశాలతో మండలంలోని మామిడ్గిలో ఐకేపీ ఎపిఎమ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం దివ్యాంగుల బస్సుపాస్ మేళ నిర్వహించారు. 20 మంది దివ్యాంగులకు పాసులు అందజేశారు. మండలంలో ఇంకెవరైనా తీసుకోని వారు ఉంటే.. ఏపీఎం కుమార్‌ను గానీ, సీసీ వెంకటరెడ్డిని గానీ సంప్రదించాలన్నారు. సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, జిరాక్స్, ఒక ఫోటోను అందజేయాలన్నారు. 100 శాతం సర్టిఫికేట్ ఉన్న వాళ్ళకి అలాగే మెంటర్స్‌కి ఒక ఎస్ కార్డు కూడా ఇవ్వడం జరుగుతున్నదన్నారు. మరిన్ని వివరాలకు ఏపిఎం కుమార్ 91000 44598, సీసీ వెంకటరెడ్డి 8008555851లను సంప్రదించాలన్నారు. ఇంద్రసేనారెడ్డి, ఆర్టీసీ సిబ్బంది పిఆర్‌ఓ పాండు, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఇంటింటి ప్రచార యాత్రను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సదాశివపేట

ఏప్రిల్ 14 నుండి మే 15 వరకు జరిగే సీపీఐ ఇంటింటి ప్రచార యాత్ర తను జయప్రదం చేయాలని.. అందు కు సంబంధించిన పోస్టర్‌లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గం సభ్యులు ఎం తాజుద్దీన్ మాట్లాడుతూ.. వచ్చే డిసెంబర్ నాటికి భారతదేశంలో సీపీఐ పుట్టి 100 ఏండ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా.. ఈ యాత్ర నిర్వహిస్తున్నట్టు తెలి పారు. స్వాతంత్ర పోరాటం నుంచి.. నేడు కార్మిక, కర్షకుల, పేద బడుగు బలహీన వర్గాల కోసం సీపీఐ నిరంతరం శ్రమిస్తూనే ఉన్నదన్నారు. సంగారెడ్డి ప్రాం తంలో కీర్తిశేషులు కామ్రేడ్ నారాయణరెడ్డి నాయకత్వంలో దాదాపు పదివేల ఎకరా ల భూమిని పేదలకు పంపిణీ చేసిన ఘనత సీపీఐకే ఉన్నదన్నారు. సంగారెడ్డి ప్రాంతంలో 9 కాలనీల్లో, సదాశివపేటలో ఐదు, జహరాబాద్‌లో మూడు, పటాన్చెరులో రెండు ప్రాంతాల్లో పూరి గుడిసెలు వేయించి పట్టాలు పంపిణీ చేయించి ందన్నారు. అలాంటి పార్టీ మీ ముందుకు వస్తుందని..ఆదరించి ఆశీర్వదించి యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి షఫీ, సీపీఐ పట్టణ వినోద, ముస్తఫా, నగేష్, సాదకలి, ఎం రమేష్, యాకుబ, లక్ష్మి, అన్నుజ, బుజ్జమ్మ, రాధిక, బిపాషా తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పాఠశాలలో ఈనెల 16న అర్హత పరీక్ష

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

వట్‌పల్లి మండలంలోని ఆదర్శ పాఠశాల మోడల్ స్కూల్‌లో ఈనెల 16న 6వ తరగతి విద్యార్థులకు 10 గంటల నుండి 12 వరకు, 7,8,9,10 విద్యార్థులకు మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు అర్హత పరీక్ష ఉంటుందని ప్రిన్సిపల్ మల్లిక ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్ వెబ్‌సైట్‌లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకుని.. పరీక్షకు హాజరుకావాలని సూచించారు.

దళితుల ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట



నవతెలంగాణ-రామచంద్రాపురం

రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సాధించుకున్న తెలంగాణలో దళితుల ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నామని పటాన్చెరు శాసనస భ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల తండాలో 15 లక్షల రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని బుధవారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులు, తాండా వాసులు, దళిత సంఘాల ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలకు ఆశయాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా దళితుల ఆర్థిక అభ్యున్నతి కోసం దళితబంధు ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల స్వయం ఉపాధి యూనిట్లను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలోనూ 100 కుటుంబాలకు యూనిట్లు అందించడంతోపాటు త్వరలోనే మరో 1500 మందికి యూనిట్లు అందించబోతున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థుల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేశామని, వీటిని సద్వినియోగం చేసి ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని అభిలాషించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామ కూడలిలో అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహనీయుల ఆశయాలను ఆలోచనలను భవిష్యత్ తరాలకు అందించి వారి అడుగుజాడల్లో నడిచేందుకే విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తూ, రాష్ట్రంలోని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.వెలిమల తండాలో కోటి రూపాయలతో ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నామన్నారు. దీంతోపాటు ప్రతి తండాలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, భవాని మాత దేవాలయాలను సొంత నిధులతో నిర్మిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, తహసిల్దార్ జయ రాములు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, దళిత సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు తండావాసులు పాల్గొన్నారు.

మేరు కులస్తులకు అండగా ఉంటా



నవతెలంగాణ-పటాన్‌చెరు

మేరు కులస్తులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పటాన్ చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మేరు కులస్తుల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గంలోని అన్ని కులస్తులకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నామన్నారు. దీంతోపాటు బీరంగూడ గుట్టపైన వివిధ కుల సంఘాలకు 1000 గజాల చొప్పున స్థలం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మేరు కులస్తులకు తగు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. గతంలో టైలర్స్ అసోసియేషన్ సంఘానికి 450 గజాల స్థలాన్ని ఇంద్రేశంలో కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. ఇటీవల స్థలం విషయంలో టైలర్స్ అసోసియేషన్, మేరు సంఘాల మధ్య స్వల్ప వివాదం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. రెండు సంఘాలకు 225 గజాల చొప్పున కేటాయించడం జరుగుతుందన్నారు. మేరు సంఘానికి భవిష్యత్తులో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, మేరు మండల కమిటీ. సలహాదారులు, మాజీ అధ్యక్షులు, యువజన సంఘం సభ్యులు, కులస్తులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-జహీరాబాద్

నిబంధనలు ఉల్లంఘించి కొనసాగుతున్న ప్రయివేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ అన్నారు. బుధవారం జహీరాబాద్ డివిజన్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. సంగారెడ్డి జిల్లాలో కొన్ని ప్రయివేట్ పాఠశాలల్లో.. ఫీజులు కడితేనే ఒకటో తరగతి నుండి 9వ తరగతి వరకు జరిగే పరీక్షలను రాయనిస్తామని ప్రయివేటు స్కూలు యజమాన్యాలు విద్యార్థులను, తల్లిదండ్రులను వేధిస్తున్నాయన్నారు. దీంతో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురై చదువును మధ్యలోనే వదిలేసే పరిస్థితి ఏర్పడే అవకాశవున్నదన్నారు. కాబట్టి జిల్లాలో ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న ప్రైవేటు స్కూళ్లపై విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. అలాంటి యజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేసి స్కూల్ గుర్తింపు రద్దు చేయాలన్నారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా అధిక ఫీజులపై ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

రేపటి రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో రేపు(శుక్రవారం) మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు, సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు చిరంజీవి, అంబేద్కర్ ఫౌండేషన్ నిర్వాహకులు జి.సంజీవులు, కేవీపీఎస్ మండల కార్యదర్శి నర్సాపూర్ శంకర్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అంబేద్కర్ వాదులు, మేధావులు, యువకులు, జాతీయవాదులు పెద్ద ఎత్తున వచ్చి ఈ శిబిరాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. రక్తదానం చేసి ప్రతి ఒక్కంహ ప్రాణదాతలు కావాలన్నారు. సామాజిక సేవాకర్త బ్లడ్ డోనర్ ఓం ప్రకాష్, ముజాహెద్ చిస్తీ నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఏదైనా వివరాలకు 9676608608, 6305043932, 7989894520, 9000789944 నెంబర్‌లను సంప్రదించాలన్నారు.

అంబేద్కర్ భవనానికి 2 ఎకరాల స్థలం కేటాయించాలి

- రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయాలి
- కేవీపీఎస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో మంత్రికి వినతి



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలో అంబేద్కర్ భవనానికి 2 ఎకరాల స్థలం కేటయించి రూ.2 కోట్లతో నిర్మించాలని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌లకు కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు డి. విద్యాసాగర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ మల్లేశం, బీఎస్పీ నాయకులు దుర్గయ్య ఓయూ జేఏసీ విద్యార్థి నాయకులు భానుతేజ, అంబేద్కర్ సంఘం నాయకులు సంగుపేట చెట్టయ్య, బేలూరు సురేష్‌లు బుధవారం అందోల్‌లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ మాట్లాడుతూ.. అందోల్ నియోజకవర్గం స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నేటి వరకు ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గంగా ఉన్నదన్నారు. అయినప్పటికీ నియోజకవర్గ కేంద్రంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనం లేదన్నారు. ప్రతీ రోజు అనేక మంది వివిధ పనుల మీద జోగిపేట్ పట్టణానికి వస్తూపోతుంటారని.. విద్యార్థులు, నిరుద్యోగ యువకులు వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సామాజిక తరగతులు ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు అత్యధికంగా కలిగి ఉన్న నియోజకవర్గం కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం కొరకు రెండు ఎకరాల స్థలం కేటాయించి రెండు కోట్ల నిధులు కేటాయించి అన్ని అంగులతో అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలన్నారు. అంబేద్కర్ భవన్ నిర్మాణం కొరకు కృషి చేస్తానని మంత్రి హరీశ్‌రావు, ఎమ్మె ల్యే చంటి క్రాంతి కిరణ్ హామీ ఇచ్చారన్నారు.

గొల్ల, కురుమల ఆర్థికాభివృద్ధికే గొర్రెల పంపిణీ



నవతెలంగాణ-జహీరాబాద్

గొల్ల కురుమలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే గొర్రెల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. ఎంపీడీవో సమావేశం మందిరంలో సంగారెడ్డి జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం 2వ విడత గొర్రెల పంపిణీ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. స్వరాష్ట్రంలో కులవృత్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలను నిర్వహిస్తున్నదన్నారు. అందులో భాగంగానే గొల్ల కురుమలకు మొదటి విడతలో భాగంగా గొర్రెల పంపిణీని విజయవంతంగా చేపట్టిందన్నారు. అదేవిధంగా ప్రస్తుతం రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పంపిణీ చేసి ప్రభుత్వ లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. గొల్ల, కురుమలను ఆదుకోవడంతో పాటు.. మాంసం కొరత కూడా తీరుతున్నదన్నారు. గొర్రెలను ఇవ్వడంతో పాటు ఇన్సూరెన్స్, దాణా వంటి సదుపాయాలు కల్పిస్తున్నదన్నారు. గొర్రెలకు వ్యాధుల వస్తే.. వైద్య సదుపాయాలను కూడా అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆయ మండల ఎంపీడీఓలు, మార్కెట్ మాజీ చైర్మెన్ గుండప్ప, డాక్టర్‌లు, పశు సంవర్ధక శాఖ అధికారులు, గొల్ల కురుమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ పోరాటంలో ఏఐకేఎస్ పాత్ర చారిత్రాత్మకం





నవతెలంగాణ-సంగారెడ్డి, కొండాపూర్

రైతాంగ పోరాటంలో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్)ది చారిత్రాత్మకమైన పోరాటమని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య అన్నారు. బుధవారం సంగారెడ్డి కేవల్ కిషన్ భవనం ఎదుట, కొండాపూర్ మండల పరిధిలోని ముందేంపల్లిలో ఏఐకేఎస్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి మాట్లాడారు. రైతు సమస్యల పరిష్కారం కోసం 1936 లోనే ఏఐకేఎస్ ఏర్పడిందన్నారు. ఓ పక్క స్వాతంత్ర్య ఉద్యమం, మరోపక్క రైతాంగ సమస్యలపై పోరాటం చేసిందని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసిన ఘనత ఏఐకేఎస్‌కు ఉందని కొనియాడారు. ఇటీవలే ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టాలపై జరిగిన పోరాటంలో ఏఐకేఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. పార్లమెంటులో రైతుకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చట్టం తేవాలని, విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తున్నదన్నారు. కేంద్రంలోని మోడీ సర్కారు రైతు వ్యతిరేక విధానాలకు వేలాది మంది రైతులు పోరాటం చేసి ప్రాణాలు కోల్పోయారని ఆవేదన చెందారు. 13 నెలల పాటు ఢిల్లీలో పోరాటం చేసిన సందర్భంలో సుమారు 760 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని అయినప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. రైతాంగ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు, అమరవీరుల ఆశయాల కనుగుణంగా ఏఐకేఎస్ పోరాటం చేస్తుందన్నారు. ఈ జిల్లాలో ఉల్లి రైతులకు కనీస మద్దతు ధర క్వింటాలకు రూ.1200 కేటాయించాలన్నారు. సంగారెడ్డిలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.యాదవ రెడ్డి, విట్టల్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మల్లారెడ్డి, కమిటీ సభ్యులు అమూర్తమ్మ అశోక్, మల్లేశం, శివకుమార్, సంగారెడ్డి, నర్సారెడ్డి, రాజ మల్లయ్య సుజాత, రైతులు లక్ష్మయ్య, సాయిలు, కిష్టయ్య, కొండాపూర్‌లో నాయకులు గోపాల్, శీను, మామయ్య, సుభాష్, చంద్రయ్య, రాజు, బాలయ్య పాల్గొన్నారు.

నీలం మధు యువసేనలోలో చేరిన రాళ్ళకత్వ సర్పంచ్



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని రాళ్లకత్వ సర్పంచ్ రాయిని రమ మల్లేష్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం నీలం మధు ముదిరాజ్ యువసేనలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నేత, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ ఎన్ఎంఆర్ యువసేన లోకి ఆహ్వానిస్తూ కండువా కప్పి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మండలం నీలం మధు ముదిరాజ్ యువసేన నేతలు సుంకర బోయిన మహేష్, శ్రీనివాస్,బొంతపల్లి గ్యారాల మల్లేష్,మన రఘు,శ్రీనివాస్,వినోద్,గణేష్, అశోక్, వివిధ గ్రామాల సంబంధించిన ప్రతినిధి వర్గం తదితరులు పాల్గొన్నారు


అతివేగంతో.. ఆర్టీసీ బస్సు బోల్తా
ప్రయాణికులు లేకపోవడంతో తప్పిన ముప్పు



నవతెలంగాణ-కొల్చారం

అతివేగంతో వెళ్లిన ఆర్టీసీ బస్సు అదుపుతప్పి బోల్తా పడిన ఘటన కొల్చారం మండలం కిష్టాపూర్ వద్ద మెదక్-హైదరాబాద్ జాతీయ రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మెదక్ నుంచి హైదరాబాద్ ఫిట్నెస్ కోసం వెళ్తున్నది. ఈ క్రమంలో ఒక్కసారిగా ముందు భాగం చక్రం ఊడిపోవడంతో అదుపు తప్పి బోల్తా పడింది. ఆ సమయంలో బస్సులో ప్రయాణికులెవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న పోలీసులు ప్రమాదానికి గురైన బస్సును క్రేన్ సహాయంతో పక్కకు తీశారు. ..

నవతెలంగాణ 3



మెదక్

గురువారం 13 ఏప్రిల్ 2023

నగరం తాండాకి బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నగరం తాండా గ్రామానికి బస్సు సౌకర్యక కల్పించాలని కోరుతూ ఎస్సీ కాలనీవాసులు బుధవారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ కాలనీకి కమ్యూనిటీ హాల్ కేటాయించాలని, ఇప్పుడు ప్రకటించబోయే దళిత బంధులో నగరం గ్రామాన్ని చేర్చాల న్నారు. గ్రామానికి సీసీరోడ్లు కూడా మంజూరు చేయాలని.. గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతంపల్లి సురేష్, సంజీవులు, నర్సింలు, కృష్ణ, నరేష్, రమేష్, స్వామి, బాబు రాజు తదితరులు పాల్గొన్నారు.



భద్రాద్రి తలంబ్రాలు అందజేత

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

ఇటీవల శ్రీరామనవమి సందర్భంగా ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలను బుకింగ్ చేసుకున్న భక్తులకు భద్రాద్రి తలంబ్రాలను బుధవారం అందజేశారు. పెద్ద శంకరంపేట ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణ పరిధిలో బుకింగ్ చేసుకున్న మొత్తం 150 మంది భక్తులకు ఆర్టీసీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ మారుతి భక్తుల దగ్గరకు వెళ్లి తలంబ్రాలను అందించారు.



జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సంబురాలు

నవతెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ మండలంలో నాలుగేండ్లుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా పని చేస్తూ ప్రొబేషనరీ కాలాన్నిపూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేశారు. కాగా ప్రొబేషన్ పూర్తి చేసుకున్న వారిని రెగ్యులర్ చేస్తామన్న సీఎం హామీ ప్రకారం.. వెంటనే ప్రభుత్వం జీవో విడుదల తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా స్వప్న రవి, మండల పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు రూ.5 వేల విరాళం

నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని రత్నాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం బుధవారం పిల్లుట్ల గ్రామానికి చెందిన సేవా రత్న అవార్డు గ్రహీత శివంపేట మండల బీఆర్ ఎస్ పార్టీ కోశాధికారి బండారి గంగాధర్ తన వంతు సహాయంగా 5వేల విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ ఉపసర్పంచ్ సాయిలు, పల్లి బిక్షపతి, కుమ్మరి నాగరాజు ,అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



ధర్మారం భూములను నత్నాయిపల్లి గ్రామస్తులకు ఇవ్వాలి

నవతెలంగాణ-నర్సాపూర్

మండల పరిధిలోని నత్నయపల్లి గ్రామ సమీపంలో ఉన్న ధర్మారం భూములను నత్నాయిపల్లి గ్రామస్తులకే కేటాయించాలని కోరుతూ.. బుధవారం నర్సాపూర్ పట్టణం లోని ఆర్డీవో కార్యాలయంలో నత్నాయిపల్లి గ్రామానికి చెందిన రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా ధర్మారం భూముల్లో సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. కొందరు వ్యక్తులు ఇతర గ్రామాల వారికి ధర్మారం భూములు ఇప్పి స్తామని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ధర్మారం భూములు తమకె ఇవ్వాలని నత్నాయపల్లి గ్రామ రైతులు ఆర్డీవోకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార క్రమంలో నత్నయపల్లి గ్రామస్తులు ఉదయ్, సత్యనారాయణ ,తదితరులు ఉన్నారు.



గ్రామీణ ప్రాంతాల్లోకి వైద్య సేవలు విస్తరించాలి

నవతెలంగాణ-జిన్నారం

గ్రామీణ ప్రాంతాల్లోకి మరింతగా వైద్యసేవలు విస్తరించాలని జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్ ఆకాంక్షించారు. జిన్నారం మండల కేంద్రము లోని మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇన్నర్ విల్ క్లబ్,ఎం.ఎస్.జే క్యాన్సర్ హాస్పిటల్, ప్రభుత్వ డెంటల్ హాస్పిటల్ సౌజన్యంతో బుధవారం ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో ఆసుపత్రులు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తూ వివిధ స్థాయిలో వైద్య శిబిరాలను నిర్వహించాలన్నారు. మండల కేంద్రంలోని జిల్లాలో ఇలాంటి మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఉచిత మెగా వైద్య శిబిరాలు అన్ని గ్రామాల వారు పాల్గొంటూ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉచిత విస్తృతస్థాయి వైద్య శిబిరంలో క్యాన్సర్,గైనిక్,దంత సంబంధ పరీక్షలు,సాధారణ సంబంధిత పలు రకాల పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేశారు.దాదాపుగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన రెండు వందల పైచిలుకు జనాలు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంగు రమేష్,సో లక్ పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాములు, గడ్డపోతారం ఎంపీటీసీ జానా బాయి, జిన్నారం గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మీకాంత్ రెడ్డి బృందం, ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు కాంతలాల్ షా,సెక్రటరీ జమత్ ఖనాన్, ఇన్నర్ విల్ క్లబ్ అధ్యక్షులు రేణుకపూర్, జనరల్ గైనిక్ క్యాన్సర్ డాక్టర్లు అంబుజా, శోభన్మాతుర్,శోభ,సుల్తానా,వంశిక, శ్రీధర్ రెడ్డి, అహ్మద్ గులాం, ప్రోగ్రాం ఆఫీసర్ ,కౌన్సిలర్, రిజిస్ట్రేషన్,ఏఎన్ఎం కోఆర్డినేటర్ విభాగాలకు చెందిన ప్రశాంత్, రాధిక, సుందరి ,కుమార్, సురేష్ పాల్గొన్నారు.

ఓటర్ జాబితాలో వివరాలను పరిశీలించాలి



నవతెలంగాణ-మెదక్‌రూరల్

ఓటరు జాబితాలో తొలగించిన ఓటర్ల వివరాలను మరోమారు పరిశీలించి ధ్రువీకరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్‌లకు సూచించారు. బుధవారం హైదరాబాద్ నుంచి సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి రవికిరణ్‌తో కలిసి కలెక్టర్లతో ఓటర్ జాబితాలో పిఎస్ఈ (ఫోటో సిమిలర్ ఎంట్రీస్) ధృవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, బూత్ లెవెల్ అధికారుల నియామకం అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ.. ఫోటో సిమిలర్ ఎంట్రీ మొదటి దఫా క్రింద క్షేత్ర స్థాయిలో తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి పరిశీలించాలని సూచించారు. జిల్లా నుండి ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన, మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ ఓటర్ల పేరు ఓటరు జాబితా నుంచి తొలగించాలని, అలా తొలగించిన ఓటరుకు సంబంధించిన డాక్యుమెంట్ వివరాలు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఉన్నాయో లేవో ధ్రువీకరించాలని సూచించారు. ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ స్థాయి అధికారులు కీలకపాత్ర పోషిస్తారని, ప్రైవేట్ వ్యక్తులుంటే వారం రోజులలో తొలగించి ప్రభుత్వ సిబ్బందినీ నియమించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మరో మారు క్షేత్రస్థాయిలో పరిశీలించి జిల్లాలో మరణించిన, ఇతర ప్రాంతాలకు వెళ్లిన, ఫోటోలు మిస్ మ్యాచ్ అయిన వివరాలను ధ్రువీకరించుకుంటామన్నారు. జిల్లాలో 583 ఓటర్ల పేర్లు తొలగించామని, తిరిగి వాటిని ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాల మేరకు డాక్యుమెంట్లు అన్ని ఉన్నాయో లేదో పరిశీలించి, ఏమాత్రం లోపాలకు తావులే కండా పక్షం రోజులలో అప్ డేట్ చేస్తామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదనపు కలెక్టర్ రమేష్, ఆర్‌డిఓ. సాయి రామ్, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తాటిముంజలతో ఎండ నుంచి ఉపశమనం

నవతెలంగాణ-మెదక్‌డెస్క్



రోజురోజుకూ ఎండల తీవ్రత పెరుగున్నది. ప్రజలు ఇంట్లో నుంచి బయటికి రావాలంటే భయపడేంతంగా ఎండల తీవ్రత ఉన్నది. అయితే ఈ ఎండ తీవ్రత నుంచి కాసింత ఉపశమనం ఇచ్చే తాటి ముంజలు మార్కెట్‌లోకి వచ్చేశాయి. మొదటి సారి చేగుంటలో తాటి ముంజలు అమ్మకానికి వచ్చాయి. మెదక్ జిల్లా కొల్చారం మండలం తొంగోడు గ్రామానికి చెందిన సత్యనారాయణ తాటి ముంజలను తీసుకువచ్చి చేగుంటలో విక్రయిస్తున్నాడు. తమ గ్రామంలో తాటిచెట్లు విరివిగా ఉన్నాయని.. ఒక తాటి చెట్టును రూ.400కు తీసుకొని తాటి ముంజలు కోసుకొని మార్కెట్లో డజన్‌కు రూ.100కు విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. తన సొంత ఆటోలో వచ్చి విక్రయిస్తున్నానని, దీనివల్ల మంచి ఆదాయం కూడా లభిస్తుందని సత్యనారాయణ తెలిపారు. తాటి ముంజల వల్ల మంచి ఆయురారోగ్యాలు, ఒంట్లో వేడి తగ్గి చల్లదనంగా ఉంటుందన్నారు. ప్రకృతి పరంగా ఎటువంటి క్రిమిసంహారక మందులు లేకుండా ఈ ముంజలు లభిస్తుండడంతో ఆదరణ కూడా వస్తున్నదని సత్యనారాయణ తెలిపాడు.

ప్రభుత్వ పాఠశాలలకు బెంచీల బహుకరణ





నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలోని పలు గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలకు కార్డివా కంపెనీ బెంచీలను బహుకరించింది. ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి కార్డివా కంపెనీ వారితో మాట్లాడగా.. కార్డివా కంపెనీ రమేష్ సల్మాన్, చీఫ్ సైంటిస్ట్ అనిల్ ఆధ్వర్యంలో మానేపల్లి, ధర్మారం, అంగులపల్లి, మన్నె వారి జలాల్పూర్ గ్రామాలకు సుమారు రూ.15 లక్షలు వెచ్చించి బెంచీలను బహుకరించారు. జెడ్పీటీసీ రమేష్ గౌడ్, ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, స్థానిక సర్పంచి వెంకటలక్ష్మి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం బెంచీలపై విద్యార్థులను కూర్చొబెట్టి ప్రారంభోత్సవం చేశారు. కాగా కార్డివా కంపెనీ యజమానులను శాలువాతో వారు సత్కరించి మాట్లాడారు. పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని సహృదయంతో బహుకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి పాఠశాలలో టాయిలెట్స్ లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. వెంటనే స్పందించి మన ఊరు-మన బడి కార్యక్రమంలో కాంపౌండ్ వాల్, టాయిలెట్స్‌కు నిధులు మంజూరు చేయిస్తానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, గ్రామస్తులు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే..

మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల పంతులుపల్లి గ్రామంలో పాఠశాల ఆవరణ నుండి 500 మీటర్ల దూరానికి గాను ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.30 లక్షల నిర్మించ తలపెట్టిన సీసీరోడ్డు పనులను సర్పంచి మల్లేశం గౌడ్, ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూపాల్ రెడ్డి, ఎంపీటీసీ మోహన్ రెడ్డి కోదండ కృష్ణ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా నాణ్యతగా పదికా లాల పాటు పటిష్టంగా ఉండే విధంగా సీసీరోడ్డు నిర్మాణం చేపటాలన్నారు. లేని యెడల పనులు నిలుపుదల చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిజాంపేటలో బస్టాండ్ పనులు ప్రారంభం

నవతెలంగాణ-నిజాంపేట



నిజాంపేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్ పనులను గ్రామ సర్పంచ్ గెరిగంటి అనూష లక్ష్మీనర్సింలు, ఎంపీటీసీ లహరి కిష్టారెడ్డిలు కొబ్బరికాయ కొట్టి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ తరపున బస్టాండ్ నిర్మాణం చేపట్టామన్నారు. బస్టాండ్ నిర్మాణానికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పూర్తిగా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఉప సర్పంచ్ బాబు మాట్లాడుతూ.. బస్టాండుకు 730 గజాల స్థలాన్ని గ్రామ మాజీ సర్పంచి వడ్ల తిరుమలయ్య దానం చేశారన్నారు. స్థలము దానం చేయడమే కాకుండా రూ.10 లక్షల విరాళం కూడా ఇస్తానని ప్రకటించారన్నారు. గ్రామస్తులు దాతలు సహకరించాలని కోరుతూ.. గ్రామ అభివృద్ధికై ప్రతి ఒక్కరూ తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సింలు, మాజీ కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ అజీజ్,వార్డు సభ్యులు మావురంరాజు, ఆముదరాజు,తిరుమల గౌడ్, స్వామి, తాడెం తిరుపతి, సాకలి రాజవ్వ ,బిఆర్ఎస్ నాయకు లు రంజిత్ గౌడ్, ఎల్.రాములు గౌడ్, లక్ష్మణ్, గ్రామస్తులు గాండ్ల విట్టల్, తాడెం కొమురయ్య ప్రశాంత్, వినోద్, భూమా గౌడ్, పంజా బాబు తదితరులు పాల్గొన్నారు

కిష్టాపూర్ పేదలకు ఇంటి పట్టాలివ్వాలి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

30 ఏండ్లుగా ఇల్లు కట్టుకొని ఉంటున్న పేదలకు 58 జీవో ప్రకారం ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం డిమాండ్ చేశారు. బుధవారం చేగుంట తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి 58 జీవో ప్రకారం ఇళ్లస్థలాలకు పట్టాలు ఇవ్వాలని, తాసిల్దార్ లక్ష్మణ్ బాబుకు వినతి పత్రాన్నీ అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 58, 59 ఏప్రిల్ నెల మళ్ళీ అవకాశం ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. చేగుంట మండలం పులిమామిడి గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 10లో గత 30 సంవత్సరాల నుండి ఇల్లు నిర్మించుకొని నివాసముంటున్న పేదల కు ఇంటి నెంబర్ ఇవ్వకుండా గ్రామ పరిపాలన అధికారులు, గ్రామ దేవాలయ కమిటీ చైర్మెన్ మీరు ఇల్లు నిర్మించిన భూమి దేవాలయం అని చెప్పి ప్రతి సంవత్సరం ఇంటికి ఐదు నుంచి పదివేల రూపాయలు దేవాలయం పేరుతో వసూలు చేస్తున్నాడన్నారు. డబ్బులు ఇవ్వకుంటే ఇల్లు ఉండవు ఇది దేవాలయ భూమి అని బెదిరిస్తూ... రేషన్ బియ్యం కూడా ఒక కోట బియ్యం మీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బెదిరింపులకు గురి చేస్తున్నాడన్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి జీవో నెంబర్ 58, 59 ప్రకారం ఇండ్లకు ఇంటి నెంబర్, ఇంటి పట్టాలు ఇచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు నాగమణి, సమీరా, సిద్ధ గౌడ్, నారాయణరెడ్డి, ప్రమీల, లక్ష్మి, సిద్దవ, స్వరూప ,బాలమణి తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ పేషెంట్‌కు నిత్యవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

రేగోడు మండలంలోని మర్పల్లి గ్రామానికి చెందిన అంజద్ పాషకు రెండు కిడ్నీలు పాడై ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు, వారి స్నేహితులు అంజద్ పాషాకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు గున్న వెంకటేశం తెలిపారు. సంతోష్ గుప్తా,దశరథ యాదవ్, శ్రీకాంత్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

గంగా జమున తెహజీబ్ తెలంగాణా సంస్కృతి

నవతెలంగాణ-పటాన్‌చెరు



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో గంగా జమున తెహజీబ్ సంస్కృతి పరవడల్లుతోందనీ మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తు న్నారన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో పటాన్ చెరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అతిథులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..నియోజకవర్గం లోని ముస్లింల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ నేపథ్యంలోనే నిరుపేద ముస్లింల అంత్యక్రియల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఐనోలు గ్రామ శివారులోని టీఆర్ఆర్ కళాశాల సమీపంలో ఐదు ఎకరాల స్థలాన్ని స్మశాన వాటికకు కేటాయిం చడం జరిగిందని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలి



నవతెలంగాణ-మెదక్‌రూరల్

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ద్వారకా గార్డెన్‌లో యాసంగి-2023 ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి అధికారులు, రైస్ మిల్లర్లతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ.. నేడు జిల్లాలో రెండు పంటలు కలిపి ఒక లక్ష మెట్రిక్ టన్నుల నుంచి 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండిస్తున్నారన్నారు. అయితే దళారీల ప్రమేయం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే కనీస మద్దతు చెల్లిస్తూ రైతులకు భరోసా, ధైర్యం కల్పిస్తున్నదన్నారు. అధికార యంత్రంగం రైతులకు ఇబ్బంది కలగకుండా సంబంధిత శాఖలు సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన కాంటాలు, తేమను కొలిచే యంత్రాలు, ప్యాడి కాలీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, అవసరం మేరకు కొత్త,పాత గన్ని సంచులు నిష్పత్తి ప్రకారం అందించాలని సూచించారు. వేసవి తాపం దృష్ట్యా ప్రతి కేంద్రంలో షామియానా, మంచి నీరు ఏర్పాటు చేయాలని సూచించారు. సాధారణంగా కొనుగోలు కేంద్రాల్లో తూకం సరిగ్గా చేయడం లేదని, తాళ్లు ఉన్నాయని, రైస్ మిల్లుల వద్ద సకాలంలో ధాన్యం దించుకోవడం లేదని, గొనె సంచులు బాగా లేవని, లారీల సమస్య ఉత్పన్నమవుతున్నాయని, కేంద్రానికి,మిల్లుకు ట్యాగింగ్ చేసిన ప్రకారం రావడం లేదని వంటి సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అటువంటివి జరగకుండా చూడాలని,లేకుంటే చర్యలు తీసుకోవాలన్నారు.

అనంతరం కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఈ యాసంగిలో 4 లక్షల 43 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం విపణిలోకి వచ్చే అవకాశముందని, అందుకనుగుణంగా పాక్స్, ఐ.కె.పి , డిసిఎంఎస్, రైతు ఉత్పత్తి సంస్థల ఆధ్వర్యంలో 406 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి ఇదివరకే సిబ్బందికి దిశా నిర్దేశం చేశావన్నారు. ప్రతి కేంద్రంలో కావలసిన ఎలక్ట్రానిక్ కాంటలు, తేమను కొలిచే యంత్రాలు, ప్యాడి క్లినర్లు , టార్పాలిన్ లు అందుబాటులో ఉంచామన్నారు. గోనె సంచుల కొరత లేదని, మానిటరింగ్ చేయుటకు ఇద్దరు సీనియర్ అధికారులను నియమించామన్నారు. కొనుగోళ్ల ప్రక్రియ ముగిసే 45 రోజులు చాలా క్లిష్టమైన రోజులని, ఒక యజ్ఞంలా భావించి అందరు సమిష్టిగా పనిచేయాలని, ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని అన్నారు. వ్యవసాయ విస్తరణాధికారుల పాత్ర చాలా కీలకమన్నారు. జిల్లాలో 35 బాయిల్డ్ రైస్ మిల్లులకు ధాన్యం తరలించే విధంగా కొనుగోలు కేంద్రం నుండి మిల్లులకు లారీలు పంపుటకు జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. రైతులకు వెంటనే డబ్బులు చెల్లించే విధంగా ట్యాబ్ ఎంట్రీలు పక్కాగా వెనువెంటనే చేసేలా చూడాలన్నారు. మండల ప్రత్యేకాధికారులు, ఏంపిడిఓలు, ఏంపిఓలు, తహసీల్దార్లు ప్రతి రోజు 2,3 కేంద్రాలను సందర్శించి సజావుగా జరిగేలా చూడాలని, ప్రతి తహశీల్దార్ కార్యాలయంలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. 2021-22 రబీకి సంబంధించి సి.ఎం.ఆర్. రైస్ పూర్తి చేసి ధాన్యం నిలువకు స్థలం ఏర్పాటు చేసుకోవాలని రైస్ మిల్లర్లకు సూచించారు. అదేవిధంగా ధాన్యం భద్రపరచుటకు గోదాములను గుర్తించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రైస్ మిల్లుల సం ఘం అధ్యక్షులు చంద్ర పాల్,ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, డిఆర్ డిఓ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి ఆశాకుమారి, జిల్లా సహ కార అధికారి కరుణ, డిఎస్పీ సైదులు, ఆర్.డి.ఓ. సాయి రామ్, జిల్లా పరిషద్ సీఈఓ శైలేష్, డిపిఓ సాయిబాబ పాల్గొన్నారు.

పట్టా సర్టిఫికెట్లతో నెరవేరిన సొంతింటి కల

నవతెలంగాణ-వెల్దుర్తి



డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాలు అందుకోవడంతో.. పేదల సొంతింటి కల నెరవేరిందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో మండలంలోని 60 మంది లబ్దిదారులకు ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్‌గౌడ్, తూప్రాన్ ఆర్డిఓ శ్యాం ప్రకాష్, తాసిల్దార్ నాగవర్ధన్, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మతో కలిసి ఎమ్మెల్యే డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన నిరాశ్రయులకు నర్సాపూర్ నియోజకవర్గంలో మొట్టమొదటగా ఇండ్లను కట్టిస్తామని ఇచ్చిన మాట ప్రకారం.. డబుల్ ఇండ్లు కట్టించి అందజేశామన్నారు. డబుల్ బెడ్ రూమ్ పట్టా సర్టిఫికెట్లు అందుకున్న ప్రతి ఒక్కరి సొంతింటి కల నెరవేరిందని.. ఇక మీదట వారు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లలో విద్యుత్, రోడ్లు, తాగునీరు ఇతర వసతుల కల్పనపై దృష్టి సారించి త్వరలోనే అన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. సబ్బండ వర్గాలకు అండగా ఉండి అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో బంగారు తెలంగాణ కోసం తిరిగి కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆముద భాగ్యలక్ష్మి ఆంజనేయులు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, కోదండ కృష్ణ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు లబ్దిదారులు పాల్గొన్నారు.

చేగుంటకు యూరియా పాయింట్ ఎందుకు తేలేదు?



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

చేగుంటలో రైల్వే స్టేషన్ ప్రారంభమై 40 ఏండ్లు గడుస్తున్నా.. ఇప్పటివరకు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి రైతులకు యూరియా పాయింట్ ఎందుకు తేలేదని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. చేగుంట మండలం సోమ్లాతాండ, ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామలల్లో బుధవారం ఆత్మగౌరవ యాత్రలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజా సమస్యలు, గ్రామ అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. సోమ్ల తండాలో ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలతో మాట్లాడి, పని దినాలు, వేతనాలు, విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. మొన్న గజ్వేల్ నియోజకవర్గంలో రైల్వే లైన్ కొత్తగా ఏర్పడింది. అక్కడ రైతులకు యూరియా పాయింట్ తీసుకొచ్చారు. మెదక్ నియోజకవర్గంలో కూడా తెచ్చారు. చేగుంటలో 40 ఏండ్లు గడిచినా ఇప్పటివరకు మెదక్ ఎంపీ యూరియా పాయింట్ ఎందుకు తేలేదని ఎద్దేవ చేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎక్కడ, పూటకో మాట, తొమ్మిది సంవత్సరాల పాలనలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చేసింది ఏం లేదన్నారు. ఆనాడు ముత్యం రెడ్డి చేసిన అభివృద్ధి తప్ప మరి ఏ అభివృద్ధి లేదన్నారు. మరొక పక్క ఉప ఎన్నికల్లో గెలిచిన బీజేపీ రఘునందన్‌రావు నిరుద్యోగ భృతి, మల్లన్న సాగర్ ముంపు బాధితులకు రూ.20 లక్షలు ఇప్పిస్తానని, రైతులకు కాడెడ్లను ఇస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి, రెండేండ్లుగా ఎమ్మెల్యేగా కొనసాగుతున్నాడన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో చేసిందేమీ లేదని విమర్శించారు. రైతుల పక్షాన ఉండాల్సింది పోయి, వకీల్ మాటలతో అన్ని అబద్ధాలాడి అభివృద్ధినీ దాటవేస్తున్నాడన్నారు. ముత్యంరెడ్డి ఆశయ సాధన కోసం తన తండ్రి బాటలోనే నడుస్తానని, చేగుంట మండలాన్ని అదే రకంగా అభివృద్ధి చేస్తానని, ప్రజలందరూ ఆశీర్వదించి తమను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, వడ్ల నవీన్, స్టాలిన్ నర్సింలు, కాశ బోయిన శ్రీనివాస్, కొండి శ్రీనివాస్, తాహెబ్, రమేష్, సో మ్ల తండా నాయకులు రాజు, బద్యా సీమన్, పంతుల్య, అశోక్, ఉల్లి తిమ్మాయిపల్లి నాయకులు ఎల్లం పటేల్, రాజకుమార్, బాబు, కలీం, నర్సింలు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-నిజాంపేట



పొలం దగ్గర బోర్ మోటార్ రిపేర్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘనట మండల పరిధిలోని కె వెంకటాపూర్ గ్రామంలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కాస గంగయ్య(59) బుధవారం పొలం దగ్గర బోరు మోటర్ వద్ద కరెంటు వైరు, బోరు మోటర్‌కు రిపేర్ చేస్తుండగా.. ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కొడుకు కాస బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు నిజాంపేట పోలీసులు తెలిపారు.



జేపీఎస్‌లను క్రమబద్ధీకరించాలి



నవతెలంగాణ-నంగునూరు

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరణ చేయడానికి ఆమోదించిన సీఎం కేసీఆర్‌కు నంగునూరు మండల పంచాయతీ కార్యదర్శులు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం నంగునూరు మండలం ప్రజా పరిషత్ కార్యాలయం ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. సమావేశంలో సీనియర్ పంచాయతీ కార్యదర్శులు రవి, విజయ్ కుమార్, రాజేందర్ రెడ్డి, చంద్రకళ, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు సురేష్ రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్ , కోశాధికారి సుద్దాల శ్రీకాంత్, మహిళ అధ్యక్షులు పద్మ, మండల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన ఏవో



నవతెలంగాణ-మర్కుక్

వరిలో మొగిపురుగు ఎక్కువగా ఆశిస్తోందని రైతులు సస్యరక్షణ చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రైతుల వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారుమడిలో ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే ఈనిన తరువాత తెల్లకంకులు బయటకు వస్తాయన్నారు. యాసంగి వరి పైరులో ఎక్కువగా ఆశిస్తుందని తెలియజేశారు. రైతు సోదరులు నాటిన 10 నుంచి 15 రోజుల మధ్యలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 4 కిలోలు లేదా బరోజ్ 3 కిలోలు గుళికలు లేదా ఫ్లూబెండమైడ్ గుళికలు 5 కిలోలు లేదా ఫిప్రోనిల్ 6 కిలోలు గుళికలు 10 కిలోల ఇసుకలో కలిపి తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. అంకురం నుండి చిరుపొట్ట దశలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి 2గ్రా. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 యస్.సి 0.3 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలుపు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్ , రజనీకాంత్, రైతులు పాల్గొన్నారు.

ఊర కుక్కల దాడిలో గొర్రెలు మృతి



నవతెలంగాణ-మర్కుక్

ఊర కుక్కల దాడిలో 4 గొర్రెలు మృతి, 6 గొర్రెలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని యూసుఫ్ ఖాన్ పల్లిలో బుధవారం చోటిచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... యూసుఫ్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన రైతు దావరి బాలనర్సయ్య తనకున్న గొర్రెలను సాకుతూ జీవనం కొనసాగిస్తున్నారు. మంగళవారం రోజులాగే తన గొర్రెల పాకలో వదిలి వెళ్ళాడు. బుధవారం ఉదయం తన గొర్రెల పాక వద్దకు వెళ్ళి చూసే సరికి 10 గొర్రెలు రక్తం మడుగులో పడి ఉన్నాయి. అది చూసిన రైతు కన్నీరు మున్నీరైయ్యారు. బాధిత రైతును ప్రభుత్వం అందుకోవాలను గ్రామస్థులు కోరుతున్నారు.

రూపాయి తేరుగానీ కత్తెర, కొబ్బరికాయ పట్టుకొని తిరుగుతరు



- జి.ఎల్లారెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక

'దుబ్బాకలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది ప్రతిపక్ష నాయకులు తామే చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు. ఒక్క రూపాయి తేరుగానీ ఓ చేతిలో కత్తెర,మరో చేతిలో కొబ్బరికాయ పట్టుకొని ప్రతిరోజు సందుల పంటి తిరుగుతున్నారు' అని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండవెల్లి ఎల్లారెడ్డి అన్నారు. దుబ్బాక మున్సిపల్ అభివృద్ధికి ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రూ.20 కోట్లను మంజూరు చేశారని, ఇందులో రూ.4.5 కోట్లతో బిటి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని స్పష్టం చేశారు. బుధవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో 7,8,9 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య, దుబ్బాక బాలకృష్ణ గౌడ్, బత్తుల స్వామి కలిసి బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు కేటీఆర్,హరీష్ రావు,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కో ఆప్షన్ సభ్యుడు ఆస స్వామి,ఏఎంసి డైరెక్టర్ కోన్నేటి సుధాకర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గన్నె భూమిరెడ్డి,లొన్క లచ్చయ్య,పర్స కృష్ణ,పోసరిగల్ల రాజు,పుల్లూరి ప్రవీణ్,గోవింద గారి విష్ణు రెడ్డి,బక్కరిగల్ల నర్సింలు,నర్మెట కృష్ణారెడ్డి,లోకని నర్సింలు,మల్లేశం,మద్దికుంట రవి మెరుపుల రవి,బొల్లి స్వామి,నస్కంటి నర్సింలు,ఎర్రబాగి రాజనర్సు,పలువురున్నారు.

ఆదర్శ పాఠశాలలో 16న ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అక్కెనపల్లి ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కోసం ఈ నెల 16న పరీక్ష నిర్వహిస్తామని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్ తెలిపారు. ఆరో తరగతిలో ప్రవేశం కోసం 16వ తేదీ ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతుల్లో ప్రవేశానికి మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఎంట్రాన్స్ ఎగ్జామ్ కు 102 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

16న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ - చిన్నకోడూరు

2023-24 విద్యా సంవత్సరంలో తెలంగాణ మోడల్ స్కూల్స్ 6వ నుండి 10వ తరగతులలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 16న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు మోడల్ స్కూల్ ఇబ్రహీంనగర్ ప్రిన్సిపాల్ పద్మలత ఒక ప్రకటనలో తెలిపారు. http://telanganams.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు.

మానవ సంబంధాలను చాటి చెప్పిన బలగం



నవతెలంగాణ-దుబ్బాక

కుటుంబాల్లో ఆప్యాయత, ప్రేమానురాగాలు కరువైన నేటి రోజుల్లో బలగం సినిమా మానవ సంబంధాల్ని చాటి చెప్పిందని కౌన్సిలర్ బాలకృష్ణ గౌడ్ అన్నారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డులో 7,8 వార్డుల కౌన్సిలర్లు దివిటి కనకయ్య,దుబ్బాక బాలకృష్ణ గౌడ్ ల సంయుక్త సహకారంతో "బలగం సినిమా"ను తెరపై ప్రదర్శించారు.వారు మాట్లాడుతూ,మానవ సంబంధాలు నానాటికీ దూరమవుతున్న తరుణంలో బలగం సినిమా ఆ విలువల్ని మళ్లీ గుర్తు చేసిందన్నారు. ధర్మాజీపేట ప్రజలు భారీ సంఖ్యలో బలగం సినిమాను తిలకించడం పట్ల కౌన్సిలర్లు కనకయ్య,బాలకృష్ణ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

యువత క్రీడల్లో రాణించాలి

- ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

యువత గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడల్లో రాణిస్తే జిల్లా రాష్ట్రస్థాయిలో నిర్వహించే క్రీడల్లో అవకాశం లభిస్తుందని రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం నర్సులు మండలం చేబర్తి గ్రామంలో దేశ మహనీయుల జయంతోత్సవాల మాసం పురస్కరించుకొని నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ఎంపీపీ పాండు గౌడ్ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం ,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి ,రాష్ట్ర బీఆర్ఎస్ యూత్ నాయకులు జుబేర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుడ్యానికి ఎంతో ఉపయోగపడతాయని, యువకులు గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే క్రీడలలో ప్రతిభ చూపితే జిల్లా రాష్ట్ర స్థాయిలో ఆడడానికి అవకాశాలు వస్తాయన్నారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనే క్రికెట్ క్రీడాకారులు మంచి ప్రతిభ చూపుతారాని ఆకాంక్షిస్తున్నానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఎంపీటీసీ గోలి నరేందర్, ఉప సర్పంచ్ స్వామి,బీఆర్ఎస్ నాయకులు తిరుపతి, మర్కుక్ మండల మహనీయుల ఉత్సవాల ఆర్గనైజర్ చిన్నికృష్ణ, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ శ్రీను, నర్సింగరావు,ప్రభాకర్, శ్రీకాంత్, హరిబాబు,చంద్రం, గ్రామ క్రికెట్ క్రీడాకారులు ఆయా గ్రామాల క్రీడాకారులు తదితరులున్నారు.

మనువాద గులాంగిరీ పై పోరాడిన మహాత్ముడు పూలే



నవతెలంగాణ - మెదక్‌డెస్క్

మనువాద గులాంగిరీ పై పోరాడిన మహాత్ముడు జ్యోతి బాపూలే అని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ కుమార్ అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో ఎస్ఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అంటరానితనం విముక్తి కోసం, మహిళా హక్కుల, సామాజిక న్యాయం కోసంఆయన నిరంతరం పోరాడారన్నారు. భవిష్యత్తులోపూలే గారిని ఆదర్శంగా తీసుకొని సామాజిక న్యాయం కోసం, అంటరానితన విముక్తి కోసం మనమందరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గ్యారవంశి, మందా నితిన్, గ్యార రాకేష్, మంద భరత ,నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుతో జీవితంలో వెలుగులు









నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం తీగుల్, నర్సాపూర్ గ్రామంలో బుధవారం రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి సర్పంచ్ రాజిత రమేష్‌తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి ల ఫోరమ్ మండల అధ్యక్షుడు కావ్యాదర్గయ్య ఉప సర్పంచ్ సురేందర్ రెడ్డి బిఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంచర్ల స్వామి, వార్డ్ సభ్యులు, నాయకులు కనకారెడ్డి, నజీర్, కిషన్, సత్యనారాయణ, కనకయ్య కృష్ణ, నాగరాజు, మహేష్, శ్రీను, కార్యదర్శి ప్రశాంత్,వార్డు సభ్యులు మహిపాల్, రవి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

మన కళ్లు బాగుంటేనే అందమైన రంగుల ప్రపంచాన్ని చూడగలమని ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జెడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాకలో వారు మాట్లాడుతూ మండల పరిధిలోని పోతారం గ్రామంలో సర్పంచ్ గడిల జనార్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇస్తారి,వార్డు సభ్యులు లక్ష్మి, భూపతిలతో కలిసి కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. సీఎం కేసీఆర్ సర్కారు ప్రవేశపెట్టిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ,ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ,ఎం పి ఓ నరేందర్ రెడ్డి,ఏపీఎం దాకయ్య,పంచాయతి సెక్రటరీ అజయ్,రామక్కపేట పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డా.హిమబిందు, కంటి వెలుగు క్యాంపు సిబ్బంది,బిఆర్ఎస్ దుబ్బాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం దేశా నికే ఆదర్శమని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుడి కందుల గ్రామంలో సర్పంచ్ గంగని గళ్ళ మల్లయ్య, ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,వార్డు సభ్యులతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, మండల వైద్య ధికారి రాధాకిషన్,ఎంపీడీఓ శ్రీధర్, ఐకేపీ ఏపీఎం ముగ్దమ్ అలీ, ఎంపీవో చందన, %శాంత్రాఉ% కిషన్ రాజ్, బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షులు విభీషన్ రెడ్డి, వైద్య సిబ్బంది సాయి, సూపర్ వైజర్ శ్యామల, వార్డు సభ్యులు పర్శయ్య, దూలం వజ్రవ్వరజీము న్నిస, నాయకులు చింత బైరెడ్డి, ఎల్లం, ఈశ్వర్, కమ లాకర్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే వైద్యరంగంలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని, కంటి వెలుగు పథకంతో మరోసారి దేశానికి తలమానికమైందని ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు. మర్కుక్ మండలంలోని నర్సన్నపేట గ్రామంలో బుధళవారం రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ కానుగంటి మాధవి రాజిరెడ్డి, ఎంపీటీసి గోలి నరేందర్‌తో కలిసి ప్రారంభించారు. అంధత్వాన్ని దూరం చేయడమే లక్షంగా కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వెల్లడించారు. ప్రజలందరూ కంటి వెలుగు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో ఎంపివో రాజలింగం, డాక్టర్లు శ్రీనివాస్, ఆశాజ్యోతి, అప్తామాలిస్ట్ వికాస్, డీఈవో గణేష్,వార్డు సభ్యులు కనకయ్యయాదవ్, నాయకులు బి బిఆర్, రాం రెడ్డి, పర మేశ్వర్ రెడ్డి, పంచాయ తి కార్య దర్శి శ్వేత, ఎన్ఏంలు, ఆశావర్కర్లు తదితరులున్నారు.

రైతాంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం



- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శేట్టిపలి

నవ తెలంగాణ కొమురవెల్లి : రైతాంగ సమస్యలపై అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్)ది చారిత్రాత్మకమైన అలుపెరుగని పోరాటం చేస్తోందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శేట్టిపల్లి సత్తిరెడ్డి, రైతు సంఘం సీనియర్ నాయకులు నక్క ల యాదవ రెడ్డి అన్నారు. రైతు సమస్యల పరిష్కారం కోసం స్వాతంత్ర్యానికి పూర్వం 1936లోనే ఏఐకేఎస్ ఏర్పడిందని పేర్కొన్నారు. ఏఐకేఎస్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని కొమురవెల్లి ఐనాపూర్ గ్రామాలలో ఏఐకేఎస్ జెండా ఎగరేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ పక్క స్వాతంత్ర్య ఉద్యమం, మరోపక్క రైతాంగ సమస్యలపై పోరాటం చేసిందని గోదారి పెరిలేకర్, ఆదివాసి పోరాటం, ఉన్నప్ప వాయిలార్, తే బా గో పోరాటం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసిన ఘనత ఏఐకేఎస్ కు ఉందని కొనియాడారు. ఓ పక్క రైతు సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే స్వాతంత్ర పోరాటంలోనూ విరోచితంగా పోరాడిందని, నేటికీ రైతుల పక్షాన పోరాటం చేస్తూనే ఉందని పేర్కొన్నారు. ఇటీవలే ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టాలపై జరిగిన పోరాటంలో ఏఐకేఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. పార్లమెంటులో రైతుకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చట్టం తేవాలని, విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. అనేకరకాలుగా రైతాంగ సమస్యలపై పోరాడుతున్న అఖిల భారత కిసాన్ సభలో ప్రజలు విస్తృతంగా చేరి సమస్యల సాధన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ సర్కారు విధానాలకు వ్యతిరేకంగా వేలాది మంది రైతులు పోరాటం చేసి ప్రాణాలు కోల్పోయారని ఆవేద చెందారు. 13 నెలల పాటు ఢిల్లీలో పోరాటం చేసిన సందర్భంలో సుమారు 760 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని అయినప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. రైతులను, పేదలను, కార్మికులను భూములకు దూరం చేసే విధంగా ప్రభుత్వ విధానాలు కొనసాగుతున్నాయని కాకులను కొట్టి గద్దలకు వేసినట్టుగా కార్పోరేట్ వ్యక్తులకు, భూస్వాములకు, ధనవంతులకు సహకారం చేసే

నవతెలంగాణ-కొమురవెలి

విధంగా సంపదను దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు, అమరవీరుల ఆశయాల కనుగుణంగా ఏఐకేఎస్ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు ఐనాపూర్ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, పుల్లంపల్లి సాయిలు, కానుల రాజు, కనకయ్య, పాశం చంద్రయ్య, బిక్షపతి, కర్రోల ఎల్లయ్య ,దాసరి మహేష్, తాడూరు నరేష్, సార్ల యాదయ్య, దాసరి బాలస్వామి, పాకనాటి భాను, ఏసు రవీందర్, పాకనాటి మల్లయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలి

- జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్
- పన్నులు తగ్గించాలని 21 న వంటావార్పు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీలో అశాస్త్రీయంగా పెంచిన ఇంటి పన్నులను తగ్గించేందుకు మున్సిపల్ పాలక మండలికి చిత్త శుద్ధి లేదని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ అన్నారు.పెంచిన ఇంటిపన్నులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 21న నిర్వహించే వంటావార్పు కరపత్రాలను బుధవారం పట్టణ కేంద్రంలోని వాసవి గార్డెన్ లో ఆవిష్కరించారు. పెంచిన ఇంటిపన్నుల విషయంలో పాలక మండలి పట్టించుకోకపోవడం వల్ల పట్టణ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో ధర్నాలు, బంద్‌లు నిర్వహించినప్పటికీ పాలక మండలి, మున్సిపాలిటీ అధికార యంత్రాంగం ఆలోచన చేయకుండా ఉండడం దురదృష్టకరమన్నారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను పాలక మండలి అర్థం చేసుకోకుండా బుకాయించే విదంగా మాట్లాడం పట్ల ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ నెల 21న నిర్వహించే వంటావార్పు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ కో చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి, సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఏఐఎఫ్బీ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య, బీఎస్పీ మండల అధ్యక్షుడు బుట్టి బిక్షపతి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మిట్టపల్లి నారాయణ రెడ్డి, చాబర్ అఫ్ కామర్స్ అధ్యక్షుడు తడక లింగం గుప్తా, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లిగారి యాదయ్య, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, ఇంటి పన్ను బాధితుల సంఘం నాయకులు బద్దిపడగ నర్సింహారెడ్డి, మంచాల చిరంజీవులు,ఈరి భూమయ్య, కొంగరి వెంకట్ మావో, రాళ్లబండి నాగరాజు, గూడ రాజి రెడ్డి, ఉడుగుల శ్రీనివాస్, బండి సుదర్శన్, బండకింది అరుణ్ కుమార్, ఆముదాల రంజిత్ రెడ్డి, ఎండి. ఖాజా, ముస్త్యాల ప్రభాకర్, గొర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దిక్కు తోచని స్థితిలో బీఆర్ఎస్ కార్యకర్తలు

- బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి మహమ్మద్ షరీఫ్



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యకర్తలకు ఏదైనా ఆపద వస్తే ఆదుకునే నాయకుడే లేకుండా పోయాడని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బీఆర్ఎస్ కార్యకర్తలు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి మహమ్మద్ షరీఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్‌లో ఎమ్మెల్సీ, చైర్మన్, ఉన్నత పదవుల్లో ఉన్న నాయకులు ఉండీ కార్యకర్తలకు న్యాయం చేయడం లేదని వాపోయారు. ఒక నాయకుడి దగ్గరికి వెళ్తే ఇంకో నాయకుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మంత్రి హరీష్‌రావు దగ్గరికి వెళ్తే గడ అధికారి దగ్గరికి వెళ్లాలని చెప్పినట్లు పేర్కొన్నారు. స్పెషల్ అధికారి వద్దకు వెళ్తే నాయకులతో ఫోన్ చేయించాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా వరకు ఉన్నాయని ఆయన అన్నారు. నామినేటేడ్, పార్టీ పదవుల్లో కూడా కష్టపడ్డ కార్యకర్తలకు అన్యాయం జరిగిందన్నారు. పదవుల పంపకానికి వచ్చేసరికి ఈ నలుగురు పెద్ద నాయకులు కూర్చొని ఏ కార్యకర్తను సంప్రదించకుండా వారి అభిప్రాయం అడగకుండానే వాళ్లకు నచ్చిన వారికి పదవులు ఇస్తున్నారని చెప్పారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యకర్తలను బానిసల్లాగా చూస్తున్నట్లు ఆవేదన చెందారు. ఇప్పటికైనా నాయకులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ గజ్వేల్ ప్రజ్ఞపూర్ అధ్యక్షులు కూరాకుల వెంకట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వ్యాఖ్యలను వ్యతిరేకిస్తున్నాం

- బీఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం



నవతెలంగాణ - సిద్దిపేట

కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్ర కూలీలకు ఓటు హక్కు కల్పిస్తామని మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని బీఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం అన్నారు. బీఎన్ఆర్‌కెఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు శ్రీశైలంతో కలిసి ఆయన మాట్లాడారు. గత ఏడు నెలల క్రితం సిద్దిపేట లో భవన నిర్మాణ రంగ కార్మికుల రాష్ట్ర సభలో పాల్గొన్న మంత్రి అప్పుడు చెప్పిన విధంగా తమ సంఘానికి రెండు ఎకరాల స్థలంతో పాటు భవన నిర్మాణానికి రెండు కోట్ల నిధులు మంజూరు చేస్తామని ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపామన్నారు. సంగారెడ్డిలో జరిగిన సమావేశంలో ఆంధ్ర ప్రాంత భవన నిర్మాణ కార్మికులకు ఆంధ్రలో ఓటు హక్కు రద్దు చేసుకుంటే ఇక్కడ కల్పిస్తామని మంత్రి చెప్పడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికే యూపీ, బీహార్, చత్తీస్గడ్ ,రాజస్థాన్ నుండి వచ్చిన కార్మికులు భవన నిర్మాణ రంగంలో ఉపాధిని దెబ్బతీశారని మండిపడ్డారు. ఇతర రాష్ట్రాల కూలీల వల్ల ఎంతోమంది భవన నిర్మాణ కార్మికులు పని లేక రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర కార్మికులకు ఇక్కడ ఓటు హక్కు ఇచ్చి సభ్యత్వాలు ఇస్తే తమ ఉపాధి కోల్పోతామని, వెంటనే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో బి.ఎన్.ఆర్.కె.ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బుస్సాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ - మెదక్‌డెస్క్

సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో బుధవారం ములుగు ఆర్వీఎం చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ వారు సర్పంచ్ సదాశివరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు, చర్మం సంబంధించిన వ్యాధులు, కంతులు, గడ్డలు, కిడ్నీలో రాళ్ళు, స్త్రీలకు సంబంధించిన ప్రత్యేక వ్యాధులు, వైరల్ ఫీవర్, దగ్గు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. శిబిరంలో 350 మంది పరీక్షలు నిర్వహించగా 50 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించి మెరుగైన వైద్యం కోసం ఆర్వీఎం ఆస్పటల్ కు తీసుకెళ్లి వైద్య చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నాగ శివ, సచిన్, హర్షిత, తేజస్విని, మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణ్, గణేష్ రెడ్డి ,ప్రకాష్, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె పల్లెకు ఓబీసీ గడపగడపకు బీజేపీ కరపత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-ములుగు

మండల పరిధిలోని వంటిమామిడిలో బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బబ్బురి స్వామి అధ్యక్షతన పల్లె పల్లెకు ఓబిసి గడప గడపకు బీజేపి కరపత్రం బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు నలగామ శ్రీనివాస్, ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి నరేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 60 శాతం ఓబిసి వర్గాల వారిని కేసీఆర్ మోసం చేస్తున్నారని తెలిపారు. బీజేపీ బీసీ వర్గాలకు మొదటిసారి కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలకు స్థానం కల్పించారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ జిల్లా కార్యదర్శి తలారి లక్ష్మణ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మన్నె శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కట్ట భాగ్యలక్ష్మి, సీనియర్ నాయకులు సద్ది కృష్ణారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పల్లె రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి అన్నే బోయిన యాదగిరి, బీజేవైఎం మండల అధ్యక్షుడు మల్యాల స్వామి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు తీగుళ్ల సాయికిరణ్, భోగ మల్లేష్, బద్రి భాస్కర్, పల్లె నవీన్ సత్యనారాయణ, మల్లంపల్లి కనకయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

యాచకులకు గొడుగుల పంపిణీ



నవతెలంగాణ - సిద్దిపేట

జిల్లా సతీష్-స్వరూప వివాహ వార్షికోత్సవ సందర్భంగా, వారి సహకారంతో అయ్యప్పస్వామి దేవాలయం, శరభేశ్వర స్వామి దేవాలయం వద్ద యాచకులకు గొడుగులను పంపిణీ చేసినట్లు వాసవీ క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తొడుపునూరి కృష్ణవేణి, అరవపల్లి హరికిరణ్ , పీఆర్ ఓ అయిత శంకర్, గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం, రామేశం, సరోజన, సాత్విక్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

బీసీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కుమ్మర్ల అధ్యక్షులు



నవతెలంగాణ - సిద్దిపేట

మంత్రి హరీశ్‌రావు సూచన మేరకు బీసీ కమిషనర్, తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ బూర వెంకటేశంను మర్యాదపూర్వకంగా హైదరాబాదులో కలిసినట్లు జిల్లా కుమ్మర్ల సంగం అధ్యక్షులు దరిపల్లి శ్రీను తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కుమ్మర్ల కోసం నిర్మించబోతున్న కుమ్మర పైలెట్ ప్రాజెక్టుకు నిధులు తొందరగా విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిద్దిపేట కుమ్మర పైలెట్ ప్రాజెక్ట్ ఇంచార్జి నెల్లుట్ల విజయ్, పైలెట్ ప్రాజెక్ట్ కో ఇంచార్జి మూడపల్లి భూమయ్య జిల్లా వృత్తి విభాగ అధ్యక్షులు కట్కూరి రవీందర్, యువజన విభాగం కోశాధికారి కొలిపాక సంపత్ తదితరులు పాల్గొన్నారు.

దృష్టి లోపం నివారించడానికే కంటి వెలుగు కార్యక్రమం



నవతెలంగాణ-చేర్యాల

దృష్టి లోపం నివారించడానికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ కోరారు. మండల పరిధిలోని కడవేరుగు గ్రామంలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని బుధవారం సర్పంచ్ కొమ్ముల స్వప్నతో కలిసి ఎంపీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం,పీఏసీఎస్ వైస్ చైర్మన్ తాళ్ల పల్లి నర్సయ్య, మండల కోఆప్షన్ సభ్యులు నాజర్,వార్డు సభ్యులు బాగోతం నరేష్, తాళ్లపల్లి రమేష్,బుస్స శ్రీనివాస్,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నంగునూరు

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని లైబ్రేరియన్ ఉమాపతి సూచించారు. బుధవారం నంగునూరు శాఖ గ్రంథాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని వివిధ రంగాల్లో ప్రాధాన్యం పొందిన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, సెక్రెటరీల ఆదేశానుసారంగా ముందస్తుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించామని తెలిపారు. అనంతరం కవులు కల్లూరి యాదయ్య, తెలంగాణ ఉద్యమంలో అనేకమైన కవి సమ్మేళనలు నిర్వహించిన వ్యక్తి, రచయిత సొప్పరి రాములును సన్మానం చేశారు. కార్యక్రమంలో దేవులపల్లి పెంటయ్యపొల్సాని సుధాకర్, ఉమాకాంత్, కనకరాజు, లైబ్రేరియన్ సిబ్బంది సుద్దాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హోమియోపతి శిబిరం విజయవంతం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో హోమియోపతి వైద్య శిబిరాన్ని రెండు రోజులుగా ప్రజల సద్విని చేసుకొని విజయవంతం చేశారని వార్డ్ కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రెండవ రోజు వైద్య శిబిరాన్ని ఆమె సందర్శించి హోమియోపతి శిబిరానికి ప్రజలు వచ్చి వారి ఆరోగ్య సమస్యలను వైద్యులకు వివరించుకోవడం అభినందనీయమన్నారు. వైద్యులు ప్రజల ఆరోగ్య సమస్యలు వింటూ పరిష్కారానికి తగిన మాత్రలు అందించినట్లు ఆమె చెప్పారు. ఇటీవల కంటి వెలుగు కార్యక్రమం సైతం ప్రజల సద్వినియోగం చేసుకొని వార్డులో అనేకమందికి కంటి సమస్యలను పరిష్కరించుకున్నారన్నారు. ప్రస్తుతం హోమియో వైద్య శిబిరం సైతం ప్రజలు భారీగా తరలివచ్చి వారుకున్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకుంటున్నారన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా సమన్వయ కర్త కరుణశ్రీ

నవతెలంగాణ - సిద్దిపేట



పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా సమన్వయ కర్త కరుణశ్రీ ప్రభుత్వాన్ని కోరారు. టీఎస్‌సీ పీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కోర్టు, మున్సిపల్ కార్యాలయం, జెడ్పీ కార్యాలయాల్లో 16న చేపట్టే రాజ్యాంగ మార్చ్ కరపత్రం ఆవిష్కరించారు. డిమాండ్ల సాధన కోసం 16న రాజ్యాంగ మార్చ్‌లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో లో జిల్లా గౌరవ అధ్యక్షులు డా.బాబు, జిల్లా అధ్యక్షులు దేవరాజ్, ప్రధాన కార్యదర్శి శశి కుమార్, వివిధ శాఖల్లోని ఉద్యోగులు హర్షిత, శ్రీకాంత్, రమేష్, రాకేష్, లక్ష్మి రాజేష్, శ్రీనివాస్, చందు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ- గజ్వేల్



తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ దశలవారీగా అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బుధవారం గజ్వేల్ సమీకృత భవనం లో ఏర్పాటుచేసిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయత సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నాలుగు సంవత్సరాలుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సేవలు అందించినట్లు వారు పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత ప్రభుత్వం వీరిని గుర్తించి తదుపరి గుర్తింపులు ప్రభుత్వం ఇస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండోస్ చైర్మన్ వెంకటేశం గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చెరుకు చంద్రమోహన్ రెడ్డి, ఎంపీపీ అమరావతి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మధు, ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఐపీఎల్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

నవతెలంగాణ-మర్కుక్



ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్నందున యువత బెట్టింగుకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మర్కుక్ ఎస్ఐ హరీశ్ హెచ్చరించారు. బుధవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ దేశంలో ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్నందున యువత బెట్టింగులకు పాల్పడవద్దని ఎవరైనా బెట్టింగులకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యువత తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. రాష్ట్రంలో బెట్టింగులు కట్టుకుంటూ అప్పుల పాలై అక్కడక్కడ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని. ఎవరైనా బెట్టింగ్ కు పాల్పడినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, యువకుల ప్రాణాలు కాపాడిన వారు అవుతారని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో జూదం ఆడుతున్నట్లు సమాచారం వచ్చినట్లు తెలిపారు.అట్టి వారి పై కేసులు నమోదు చేసి ,శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పట్టణంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్

నవతెలంగాణ - సిద్దిపేట



పట్టణంలోని 33వ వార్డులో పారిశుద్ధ్య పనులను మునిసిపల్ కమిషనర్ సంపత్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డులో మురికి కాలువలో పేరుకుపోయిన ఇసుక, చెత్త తొలగింపు పనులను, ఇంటికి ప్రతిరోజూ చెత్త వాహనం వస్తుందా లేదా అని గృహ యజమానులను అడిగి తెలుసుకున్నారు. వార్డులో పర్యటిస్తున్న సమయంలో చెత్త కుప్పను చూసి చెత్త ఎవరు వేశారో దర్యాప్తు చేసి, చెత్త వేసిన వారికి జరిమానాను విధించారు. మరోసారి ఇలా పునరావృతం కాకూడదని పట్టణ పరిశుభ్రత కొరకు అందరి సహకారం తప్పనిసరి అని తమ వద్ద వెలుబడే చెత్తను మున్సిపల్ వాహనానికి ఇవ్వాలని సూచించారు. రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని బారా ఇమాం వద్ద గల కబ్రస్తాన్ లో పిచ్చి మొక్కల తొలసగింపు పనులను, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం డి ఆర్ సి సి లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొయిజ్, అధికారులు సతీష్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో నడుస్తున్న కేసీఆర్ ప్రభుత్వం

- రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్

నవతెలంగాణ -గజ్వేల్



అంబేద్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం నడుస్తుందని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ అన్నారు. బుధవారం హైదరాబాదు నడిబొడ్డున భారతదేశంలోనే అతి పెద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మాటలలో కాకుండా చేతలలో అంబేద్కర్ మీద ఉన్న ప్రేమను చూపారని తెలిపారు. సెక్రటేరియట్‌కు అంబేద్కర్ పేరు పెట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ నెల 14 అంబేద్కర్ జయంతి రోజు విగ్రహం ఆవిష్కరణ కార్యక్ర మానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పెరిక స్వామి మాజీ సర్పంచ్ బోడపట్ల శివ ఐలం గౌటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి నిధుల మంజూరు



నవతెలంగాణ- గజ్వేల్

సీఎం కేసీఆర్ ఆధ్యాత్మికుడు కావడం వల్లనే దేవాలయాల నిర్మాణానికి నిధులు నిధులు మంజూరు అవుతున్నట్లు తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదా శ్రీనివాస్ అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో పెద్దమ్మ గుడి నిర్మాణానికి ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ 19 వ వార్డు కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు విరాళాలు అందించారు. గజ్వేల్ బిఆర్ఎస్ నాయకులు గుంటుకు రాజు ముదిరాజ్, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, జాలిగామ గ్రామ సర్పంచ్ శివయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు బిక్షపతి, చంద్రయ్య, నరసింహులు, బుచ్చి మల్లయ్య, సత్తయ్య, యాదగిరి, నర్సింలు, మల్లేశం, స్వామి, శ్రీనివాస్, పి.స్వామి, ఎస్. పోచయ్య, బి. ఇస్తారి, బి. బాల రాములు, బి. నర్సింలు, సిహెచ్. వెంకట్, కె. మురళి, కే. శ్రీను, కే. ప్రవీణ్, జి. రవి, పి. రవి, భారత రాష్ట్ర సమితి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సంబురాలు



నవతెలంగాణ-మర్కుక్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ఉద్యోగంలో చేరి నేటికి నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ పూర్తయిన సందర్భంగా మర్కుక్ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తానని ప్రకటించటం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పాండుగౌడ్,జడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్,, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, సర్పంచ్ భాస్కర్ , ప్రజాప్రతినిధులు, మండల పంచాయతీ అధికారి సీనియర్ కార్యదర్శులు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, తదితరులున్నారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఈ నెల 17 వరకు సీతారామ ఉమామహేశ్వర దేవాలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని దేవాలయ నిర్వాహకులు నర్సింగరావు, బాల్ కుమార్ తెలిపారు. బుధవారం రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్‌లకు ఆహ్వాన పత్రం అందించినట్లు తెలిపారు. అదేవిధంగా గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యం రెడ్డి తదితరులకు ఆహ్వాన పత్రం అందజేశారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న వంటేరు



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో దాచారం గ్రామం మాజీ ఉపసర్పంచ్ చేతి రెడ్డి రామిరెడ్డి మృతి చెందడంతో బుధవారం ఆయన అంత్యక్రియలో తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. గత కొన్ని రోజులుగా క్యాన్సర్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకొని గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులు గుండె ధైర్యంతో ఉండాలని ఆయన చెప్పారు.



వశిష్ట పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు పోటీలు ఎంతగానో దోహదపడతాయని వశిష్ట పాఠశాల కరస్పాండెంట్ లోకనాదం పేర్కొన్నారు. బుధవారం వైఎస్ ఆర్ కాలనీలో ఉన్న వశిష్ట పాఠశాల ఆవరణలో గ్రాడ్యుయేషన్ డే వేడుకల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రి ప్రైమరీ తరగతుల నుండి ప్రాథమిక విద్య తరగతులకు వెళ్తున్న విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు వకృత్వ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులు సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని అల్లాదుర్గ్-మెటల్‌కుంట రోడ్డులో బాటసారుల దాహార్తాన్ని తీర్చేందుకు క్రీస్తుపురం పులిలోక చర్చి వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని హద్నూర్ ఎస్ఐ వినయ్ కుమార్ అన్నారు. బుధవారం ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ఎస్సై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇది ఎంతోగానే ఉపయోగపడుతుందన్నారు. రెవరెండ్ డా.ప్రశాంత్ బెంజిమెన్ పాస్టర్, క్రైస్తవ యువ నాయకులు, మిర్జాపూర్ (బి) వినోద్, రంజిత్, డాక్టర్ అశోక్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు ..

రేపు జెడ్పీటీసీ ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శన

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

వట్‌పల్లి మండల కేంద్రంలోని ఆర్ఎస్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో జెడ్పీటీసీ అపర్ణ శ్రీకాంత్ ఆధ్వర్యాన రేపు(శుక్రవారం) మధ్యాహ్నం 12 గంటలకు బలగం సినిమా ప్రదర్శించనున్నట్టు మాజీ ఎంపీపీ పత్రి విట్టల్, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన వ్యక్తులు శుక్రవారం సంతకువచ్చే వారందరూ సినిమా ప్రదర్శనలో పాల్గొని వీక్షించాలన్నారు.



బొందల గడ్డ భూమిపై లావాదేవీలు ఆపాలి

నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని సర్వేనెంబర్ 33లో 5.39 గుంటల భూమిని 150 ఏండ్ల క్రితమే బొందల గడ్డ కోసమని తమ పూర్వీకులు నాయికోటి కుటుంబ సభ్యుల పేరుమీద చేశారని ముస్లిం సోదరులు తెలిపారు. అయితే ప్రస్తుతం ధరణి రికార్డుల్లో ఈ భూమి తప్పుగా నమోదు అవడంతో.. కుటుంబ పంపకాలు సరిగ్గా జరగలేదని.. ఇప్పుడు ఆ కుటుంబ సభ్యులు కొందరు ఆ భూమిని విక్రయించడానికి స్లాట్ కూడా బుక్ చేశారన్నారు. కాబట్టి ఈ భూమికి సంబంధించిన లావాదేవీలను వెంటనే ఆపేయాలని ముస్లి సోదరులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

కుక్కలను అరికట్టడంలో నిర్లక్ష్యం

- మండలంలో అంబులెన్స్ సేవలూ కరువు
- సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల ఆగ్రహం

నవతెలంగాణ-గుమ్మడిదల



మండలంలో కుక్కలను అరికట్టే విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో కాంగ్రెస్ ఎంపీటీసీలు గోవర్ధన్ గౌడ్, సురభి నాగేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నో ప్రవాదాలు జరగుతున్నప్పటికీ.. మండలంలో 108 సేవలూ కరువు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని మండలానికి నూతన అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. బొంతపల్లి, దోమడుగు, గుమ్మడిదల, అన్నారం, మంబాపూర్ తదితర గ్రామాలు పారిశ్రామిక ప్రాంతం కావడంతో పిసీబీ నీటి, గాలి కలుషిత సమస్యలు ఎక్కువగా ఉన్నాయని.. వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అధికారులను పలువురు ప్రజాప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ సద్ది ప్రవీణ మాట్లాడుతూ.. ఎంపీటీసీ సభ్యులు కోరిన విధంగా త్వరలోనే ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో అంబులెన్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. వైద్య, పశు వైద్య ఖాళీలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్టు సూచించారు. మండలంలో ప్రధాన సమస్య అయిన పొల్యూషన్ వదులుతున్న పరిశ్రమలను గుర్తించి వెంటనే వాటిపై చర్యలు తీసుకునే విధంగా పీసీబీ అధికారులు పనిచేయాలని కోరారు. ప్రస్తుతం కొన్ని పరిశ్రమలకు నోటీసులు కూడా జారీ చేసినట్లు అధికారులు తెలపడంతో వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. కాగా పలు శాఖల అధికారులు ఆలస్యంగా రావడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలన పాటించని అధికారుల పట్ల ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. జెడ్పీటీసీ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. మండల సమస్యల పరిష్కారానికి జడ్పీ సమావేశంలో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నట్టు తెలిపారు. మండలంలో ప్రధాన సమస్యలైన సీసీరోడ్లు, అండర్ డ్రైనేజ్ సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో చాలా వరకు పూర్తి చేసుకున్నామన్నారు. గుమ్మడిదల కానుకుంట ప్రధాన రహదారి పనులను ఎమ్మెల్యే సొంత నిధులతో కొద్దిరోజుల క్రితమే ప్రారంభించుకున్నట్టు గుర్తు చేశారు. అలాగే మండలంలోని గ్రామాల్లోకి బస్సు సౌకర్యాలు చాలా తక్కువగా ఉన్నాయని.. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షులు నక్క మంజుల వెంకటేష్ గౌడ్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ దయాకర్ రావు, ఎంపీటీసీలు కొత్త పల్లి ప్రభాకర్ రెడ్డి, బుద్దుల పార్వతమ్మ, సంఘం రాజ్యలక్ష్మి, చిదు పద్మ కొండల్ రెడ్డి, లక్ష్మి, మద్ది మల్లమ్మ సర్పంచులు, దోమడుగు శంకర్, గడ్డం హనుమంత్ రెడ్డి, బేకు నీలమ్మ, వాసవి దామోదర్ రెడ్డి, సుంచు రేణుక స్వామి, ఆలేటి నవీన శ్రీనివాస్ రెడ్డి, పొన్నబోయిన మమతా వేణు, మేడిపల్లి మురళి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హార్టెక్స్ ఐఎన్‌టీయూసీ గేట్ మీటింగ్



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం పారిశ్రామికవాడలోని హార్టెక్స్ రబ్బర్ పరిశ్రమలో ట్రేడ్ యూనియన్ ఎన్నికల సందర్భంగా ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో బుధవారం గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కొల్కురి నరసింహారెడ్డి, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్, ఐఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ అంతిరెడ్డి అనిల్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. పరిశ్రమ యాజమాన్యం వల్ల తాము ఎదురు కొంటున్న సమస్యలను కార్మికులు వారికి తెలియజేశారు. గతంలో బీఎమ్ఎస్, టీఆర్టియుసిలకు అవకాశమిస్తే కార్మిక డిమాండ్లను విస్మరించి తమ స్వలాభాల కోసం పనిచేసాయన్నారు. అనంతరం అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య భారతదేశానికి ముందు నుంచి కార్మిక జీవితాల్లో వెలుగు నింపుతున్న ఏకైక కార్మిక ట్రేడ్ యూనియన్ ఐఎన్‌టియుసి అని అన్నారు. బిఎమ్ఎస్-టిఆర్టియుసిలు ట్రేడ్ యూనియన్ ఎన్నికల సమయంలో అరచేతిలో ఆకాశాన్ని చూపించి గెలిచిన తర్వాత కనీసం కార్మికులకు అందుబాటులో ఉండరని, పరిశ్రమ యాజమాన్యంతో కలిసి వేతన పెరుగుదల విషయంలో,ఇపీఎఫ్ విషయంలో కోట్ల రూపాయల కార్మికుల సొమ్మును దండుకున్నారని ఆరోపించారు. వారి అవినీతికి అమాయకులైన కార్మికుల బలవుతున్నారని, వారికి తగిన బుద్ధి చెప్పి ఐఎన్‌టియుసి జనరల్ బాడీ సభ్యులను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పరిశ్రమ కార్మికులకు డబుల్ బెడ్రూం ఇప్పిస్తామన్న బి ఎమ్ ఎస్-టి ఆర్ టి యు సి ల వాగ్దానం ఏమైందని గుర్తుచేసారు. తమ జనరల్ బాడీని గెలిపించిన ఆరు నెలల వ్యవధిలో కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి నెరవేరుస్తామని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేసేలా చూస్తామన్నారు. ఏప్రిల్ 15న ఒక్కసారి ఐఎన్‌టియుసి అవకాశమిస్తే 76వ స్వాతంత్ర్య దినోత్సవం రోజు మొదటి అగ్రిమెంట్ చేయిస్తామన్నారు. లేనియెడల జనరల్ బాడీని రద్దుచేస్తామని, జీవితంలో పరిశ్రమ గేటును కూడా ముట్టుకోమని ప్రమాణం చేశారు. ట్రేడ్ యూనియన్ ఎన్నికలవేళ అవినీతి బీఎమ్ఎస్ మరియు టిఆర్టియుసి ల మాయమాటలు నమ్మవద్దని ఒకటికి వందసార్లు ఆలోచించి దేశకార్మిక హక్కుల కోసం నిత్యం పోరాడే ఐఎన్‌టియుసికి ఓటువేసి అండగా నిలబడాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బెహరన్ యాదవ్, జనరల్ సెక్రటరీ అమర్నాథ్ యాదవ్, బొల్లారం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కాటారం శ్రీనివాస్, జనరల్ బాడీ సభ్యులు, పరిశ్రమ కార్మికులు మరియు బొల్లారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కల్హేర్‌లో సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులకు, ఎంపీటీసీలకు, పంచాయతీ కార్యదర్శులకు బుధవారం సీపీఆర్‌పై అవగానా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ గుర్రపు సుశీల, జడ్పీటీసీ నరసింహ రెడ్డి హాజరై మాట్లాడారు. యువకుల్లో ఎక్కువగా గుండె సంబంధిత మరణాలు సంభవిస్తున్నందున సీపీఆర్‌పై అవగాహన కలిపస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు అలీ, మండల కో ఆప్షన్ సభ్యులు గని, ఎంపీటీసీ సంగప్ప, సర్పంచ్ లక్ష్మీ బాలయ్య, ఎంపీడీఓ సంగ్రామ్, ఎంఈఓ శంకర్, వైద్య అధికారి స్టాలిన్ జోన, ఎంపీవో శ్రీనివాస్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విజయకుమార్‌రెడ్డికి రాష్ట్ర లీడ్ ఆచార్య అవార్డు

నవతెలంగాణ-సంగారెడ్డి



2022-23 సంవత్సరంలో ఏర్పాటు చేసిన లీడ్ కార్యక్రమంలో తమదైన రీతిలో ముందుకు దూసుకుపోతున్న సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ ఈ. విజయ కుమార్ రెడ్డిని రాష్ట్ర లీడ్ ఆచార్య అవార్డు వరించింది. ఈ సందర్భంగా విజయ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు చేసిన కృషియే ఈ ఘన విజయానికి కారణమన్నారు. సులభమైన పద్ధతిలో ఆంగ్లాన్ని బోధించిడం, చిత్రకథల ద్వారా విద్యార్థులకు మంచి సందేశాన్ని ఇవ్వడం దీని ముఖ్య ఉద్దేశమన్నారు. ఇలాంటి అరుదైన పురస్కారం తనకు రావడం ఎంతో గర్వకారణమన్నారు. ఇందులో పాఠశాలలో సేవలు కొనసాగిస్తున్న ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేశారని ఆనందం వ్యక్తం చేశారు. ఇలా అవార్డు ను స్వీకరించిన అకాడమిక్ డైరెక్టర్ నీ మరియు వారి సతీమణి ఈ.అరుణా రెడ్డి వైస్ ప్రిన్సిపాల్, పాఠశాల ప్రిన్సిపాల్ .ఈ.కరుణాకర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు శాలువా కప్పి , పుష్పగుచ్ఛంతో సత్కరించారు. అడ్మినిస్ట్రేషన్ హెడ్ . ఈ.జయబాల రెడ్డి , లీడ్ ఇన్చార్జి కువారి, వరలక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గొర్రె కాపరుల సంఘం సమావేశం

నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ మధు కుమార్, పశు వైద్య అధికారి ఆధ్వర్యంలో బుధవారం గొర్రె కాపరుల సంఘం సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు కుమార్ మాట్లాడుతూ.. రెండో విడత గొర్రెలకు సంబంధించి విధివిధానాలను చర్చించామన్నారు. రెండో విడతలో ప్రతీ ఒక్కరు రూ.43,750 రుసుమును డీడీలుగా బ్యాంకుల్లో చెల్లించాలన్నారు. అర్హత కలిగి డి.డి కట్టిన ప్రతీ సభ్యుడికి 20 గొర్రెలు, 1 పొట్టేలును ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, పశు వైద్యాధికారి డాక్టర్ సంతోష్ రెడ్డి, విజయాలు వెంకటరామిరెడ్డి, గొర్రెల కాపుల సంఘం అధ్యక్షులు,కాపరులు సభ్యులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై నేడు అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-న్యాల్‌కల్

నేడు మండల ఎంపీడీవో కార్యాలయంలో సీపీఆర్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ వెంకట్ రెడ్డి, ఆసుపత్రి వైద్యులు శ్వేత ప్రియ తెలిపారు. మధ్యాహ్నం 12:30 గంటలకు కార్యక్రమం ఉంటుందని.. జెడ్పీటీసీ, ఎంపీపీ, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండలంలోని రెవెన్యూ, ఎంపీడీవో, పోలీస్ అధికారులు, మండల నాయకులు తప్పకుండా హాజరుకావాలన్నారు. అంతకుముందు ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో అంగన్వాడి, ఆశా వర్కర్, వైద్య సిబ్బందితో సీపీఆర్ పై సమావేశం ఉంటుందన్నారు.

అర్జున్ పట్లలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-మద్దూరు



చేర్యాల మండలంలోని అర్జున్‌పట్ల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ భీమ్ రెడ్డి మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందని పేద ప్రజల కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకొని ఉచితంగా అద్దాలు తీసుకోవాలని ఆయన కోరారు. డాక్టర్ రజిత ఉపసర్పంచ్ సింగపాక లక్ష్మి , సి హెచ్ ఓ శేషగిరి హెల్త్ అసిస్టెంట్ రఘు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

బాధిత కుటుంబాలను పరామర్శించిన చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణనికి చెందిన గుల్ల మల్లవ్వ ఇటీవల మృతిచెందగా కుటుంబ సభ్యులను బుధవారం సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న పత్రిక విలేఖరి బొద్దున రవీందర్ ను పరమార్శించి ఆరోగ్య పరిస్తితి అడిగి తెలుసుకున్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, గూళ్ళ కనకయ్య, గూళ్ళ అయిలయ్య పాల్గొన్నారు.

ట్రాక్టర్ ప్రమాద బాధితునికి భరోసా

నవ తెలంగాణ మిరు దొడ్డి



ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని బుధవారం పార్లమెంట్ సభ్యులకు కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి భరోసానిచ్చారు. మిరుదొడ్డి మండలంలోని ధర్మారం శివారులో ట్రాక్టర్ బావిలో పడ్డ సంఘటనలో గాయపడి సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గల్ల దుర్గయ్యను మెదక్ పార్లమెంటు సభ్యులు, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు.. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

కనులపండువగా శ్రీవారి కల్యాణం

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని మహిమాన్విత శ్రీ వేణుగోపాల సహిత వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ముగిసాయి. అలివేలుమంగ, పద్మావతి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. కన్యాదాతలుగా మంచాల శ్రీనివాస్ విజయలక్ష్మి దంపతులు వ్యవహరించారు. త్రిపాటి నారాయణమూర్తి శర్మ, కోట శ్రీనివాస శర్మ, వేలేటి రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య శ్రీవారి కల్యాణం కనుల పండువగా జరిగింది. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఆరెపల్లి మహాదేవగౌడ్, గోపాల్ రెడ్డి, వడ్లకొండ శ్రీనివాస్, పబ్భోజు రాజయ్య, అమిరికశెట్టి వెంకటేశం, గోనె శ్రీనివాస్ ,చింతకింది రఘు, జంగిటి బాబు, సుంచు ఉపేందర్ ,శివాజీ పెద్ది నరసయ్య, పెద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

సేంద్రియ వ్యవసాయంపై రైతులకు బుధవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నాలలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాల రాజేంద్రనగర్ హైదరాబాద్ విద్యార్థులు అవగాహన కల్పించారు. పంటలపై అధిక ఖర్చులు తగ్గించడం కోసం క్రిమిసంహారక మందులు వాడకుండా సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసుకోవచ్చని దీనివల్ల ఖర్చు తగ్గి వాతావరణానికి కూడా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శేరిపల్లి యాదగిరి, సర్పంచ్ ఎల దేవయ్య, మాజీ ఎంపిటిసి ఏదుల నర్సింలు, విద్యార్థులు సాహితి, మానస, శ్రీవిద్య, పావని, సాయి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణం పనుల పరిశీలన

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ పట్టణంలోని పాండవుల చెరువు సమీపంలో ఉన్న హనుమాన్ దేవాలయాన్ని పునర్నిర్మాణం చేపడుతున్నట్లు గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. బుధవారం హనుమాన్ దేవాలయం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. గజ్వేల్ పట్టణ ప్రజల సహకారంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. త్వరలోనే పనులు పూర్తి చేయాలని నిర్వాహకులు గుంటుక బిక్షపతిని కోరినట్లు చెప్పారు. ప్రజలు ముందుకు వచ్చి గుడి పునర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ కొమురవెల్లి

గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు తమ గ్రామపంచాయతీకి సంబంధించిన పనులు తమకు తెలుపకుండా చేస్తున్నారని రాంసాగర్, అయినాపూర్ సర్పంచులు ఎంపీపీ తలారీ కీర్తనతో వాగ్వాదానికి దిగడంతో సభ రసాభాసగా మారింది. బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ తలారి కీర్తన అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. సభ ప్రారంభం కాగానే వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివివినిపించారు. మండలంలోని వివిధచెరువులలోని మట్టి వెంచర్లకు తరలి వెళుతున్న రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని నాయబ్ తహశీల్దార్ వేణుగోపాల్ రావు ను అయినాపూర్ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి నిలదీయగా మట్టి తరలింపు తమ దృష్టికి ఇప్పుడే వచ్చిందని మట్టి వెంచర్లకు తరలించిన వారిపై చర్యలు చేపడుతామని నాయబ్ తహశీల్దార్ తెలుపారు. మండల సమాఖ్యలో సుమారు రూ. 40 నుంచి రూ.50 లక్షల వరకు అవినీతి జరిగిందని ఐకేపీ ఏపియం ప్రసాద్ ను పలువురు సర్పంచులు అడుగడంతో అలాంటిది ఏమీ జరుగలేదని ఏపీఎం సభకు తెలిపారు. తాము ఏ.డీ సీ ఇస్తే అభివృద్ధి పనులను బీ.ఆర్.ఎస్ నాయకుల చేత చేయిస్తున్నారని సీపీఎం పార్టీ సర్పంచులమని మమ్మల్ని చిన్న చూపు చూస్తున్నారని ఎంపీపీని నిలదీశారు. ఎంపీపీ భర్త గ్రామాలలో మాకు తెలియకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని మండిపడ్డారు. ఎంపీపీ కలగాచేసుకోని భవిష్యత్తులో అలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూస్తమని చెప్పడంతో సమస్య



సద్దుమనిగింది. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ నూతన మండలంగా ఏర్పాడిన అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచిన అధికారులకు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసి సిద్దప్ప వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్ రెడ్డి ఎంపీటీసీ లు రాజమణి, సర్పంచులు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

లద్నూరు సర్పంచ్‌పై ఎంపీడీవోకు ఫిర్యాదు

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూరు సర్పంచ్ జీడి కంటి సుదర్శన్‌పై అదే గ్రామానికి చెందిన కొంతమంది గౌడ కులస్తులు బుధవారం ఎంపీడీవో శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లద్నూరు గ్రామంలోని 488,449 ,549 సర్వే నెంబర్లలో 8 ఎకరాల 32 గంటల భూమిని తాడూరి రామచంద్రం, బోడుగం యశోద, కూరెళ్ళ నరసింహులు, కూరెళ్ళ మల్లేశం, కోరెళ్ళ మహేశ్వరి, బొంగోని బిక్షపతి కలిసి 1998లో కొనుగోలు చేసినట్లు తెలిపారు. అపటి నుండి కాస్తులో ఉండి భూమిని సాగు చేసుకుంటున్నామని తెలిపారు. సర్పంచ్ చిన్నాయన జీడికంటి రామచంద్రం అక్రమంగా ఆర్ఓఆర్లో 448లో ఎకరం భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నాడని ఆరోపించారు తాము కొనుగోలు చేసిన భూమిని అక్రమంగా పట్టా చేసుకొని రాత్రికి రాత్రే తమ భూమి లోకి చొరబడి దున్నకాలు చేపట్టగా తాము అడ్డుకున్నామని తెలిపారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేశామని తెలిపారు. తమ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించడంలో సర్పంచ్ పాత్ర ఉందని ఆరోపించారు. పంచాయతీలో పెట్టిన దడవతు డబ్బులు ఇవ్వకుండా ఏం చేసుకుంటారో చేసుకోండని బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై సర్పంచ్‌ను వివరణ కోరగా తనను రాజకీయంగా అణగదొక్కాలనే ఉద్దేశంతోనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. దడవతి పైసలు పెద్దమనుషుల సమక్షంలోనే ఉన్నాయని



తెలిపారు. దడవతు డబ్బులు తీసుకువెళ్లాలని గౌడ కులస్తులకు ఎన్నిసార్లు చెప్పినా తీసుకు వెళ్లలేదని తెలిపారు. ఆ డబ్బులకు నాకు ఎలాంటి సంబంధం లేదన్నారు. దళిత సర్పంచుననే రాజకీయ కక్షతో కొంతమంది తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తాను ఎలాంటి తప్పు చేసినా గ్రామ ప్రజల సమక్షంలో ఎలాంటి శిక్షకైనా సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు.

పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి







నవతెలంగాణ రాయపోల్

నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా క్రమబద్ధీకరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సర్వీసు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం రాయపోల్ ఎంపీడీవో కార్యాలయంలో కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఏపీడీ సతీష్ కుమార్, ఎంపీపీ కల్లూరు అనిత శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య, రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎనలేనిదన్నారు. అనంతరం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ తమ శ్రమను గుర్తించి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ ఏఈఈ విజయ ప్రకాష్, సీనియర్ అసిస్టెంట్ ముత్తాలిఫ్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దౌల్తాబాద్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ కాలాన్ని పూర్తి చేసిన సందర్భంగా బుధవారం దౌల్తాబాద్‌లోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని కోరారు. లేనిపక్షంలో ఈ నెల 27 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ పంచాయతీ కార్యదర్శులు, లోతుమడ్ల రాధా, రవీందర్, కరుణాకర్,, సునీత, మెరుగు యాదగిరి, నరేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక: తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ బుధవారం దుబ్బాక పురపాలక కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి,ఏఎంసి చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ లకు దుబ్బాక మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు.

తమ ప్రొబేషనరి కాలం నాలుగేళ్ల విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు.ఎంపిడిఓ భాస్కర శర్మ ఎంపివో నరేందర్ రెడ్డి,ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మంద చంద్రసాగర్,జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు పూర్ణచందర్,జనరల్ సెక్రెటరీ మల్లేశం,మహిళా అధ్యక్షురాలు రేఖ,మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

నవతెలంగాణ జగదేవపూర్: జగదేవపూర్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం కార్యదర్శుల ఆత్మీయత సమ్మేళనం సమావేశాన్ని నిర్వహించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల 4 సంవత్సరాల ప్రొబిషన్ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సంబురాలు చేసుకున్నారు. కార్యదర్శుల క్రమబద్ధీకరణ (రెగ్యులర్) చేయాలని పంచాయతీ కార్యదర్శులు కోరారు. కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్ ప్యాక్స్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ పంచాయతీ కార్యదర్శులు మరియు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు వేణు, కార్యదర్శి సత్యం, మహిళ అధ్యక్షులు మమత,జిల్లా నాయకులు నాగరాజు, ప్రశాంత్, మండల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ: పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగరీత్యా ఉన్నత పదవులను సాధించాలని ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాల పదవీకాలన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ హాజరై మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రజా సేవలో మంచిపేరు సంపాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం స్పందించి తమను రెగ్యులరైజ్ చేయాలని జూనియర్ పంచాయితి కార్యదర్శులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దెవేందర్, మాజీ ఎంపీటీసీ కొక్కుల సురేష్, సీనియర్ పంచాయితి కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



